నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శనివారం
23-3-2024
పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# గంటా, బండారు భవితపై నీలి నీడలు..!

- టీడీపీ మూడో జాబితాలోనూ దక్కని చోటు
-'బండారు'కు ద్వారాలు మూసుకుపోయాయి
-'గంటా'కు 'చీపురుపల్లి' తప్ప గత్యంతరం లేదాయే!





(సూర్య బ్యూరో-విశాఖపట్నం)
టీడీపీ మాజీ మంత్రులకు శుక్రవారం మరోమారు ఝలక్ తగిలింది. టీడీపీ విడుదల చేసిన మూడో జాబితాలోనూ గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తిలకు చోటు దక్కలేదు. 2014 ఎన్నికలు జరిగిన నాటి నుంచి దాదాపు నాలుగేళ్ళు గంటా శ్రీనివాసరావు పార్టీ పరంగా కాస్త మౌనంగా మిగతా 2లో

## టీడీపీ మూడవ జాబితాలో శ్రీకాకుళం నుంచి ముగ్గురు

-శివంగికే పలాస ఎమ్మెల్యే టికెట్
- శ్రీకాకుళం తెరపైకి గొండు శంకర్
- పాతపట్నం మామిడిదే
- సీనియర్లకు ఝలక్ ఇచ్చిన టీడీపీ







శ్రీకాకుళం మార్చి 22 మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మూడో జాబితా శ్రీకాకుళం జిల్లాలో ఊహించని పరిణామాలకు వేదిక అయింది. పలాస నియోజకవర్గానికి గౌతు శిరీష, శ్రీకాకుళం నియోజక వర్గానికి గొండు శంకర్, పాతపట్నం నియోజకవర్గానికి మామిడి గోవిందరావు పేరును తెలుగుదేశం పార్టీ మిగతా 2లో



కింజరాపు



శ్రీభరత్

## ఉత్తరాంధ్ర నుంచి పలువురికి చోటు

శ్రీకాకుళం టీడీపీ ఎంపీ అభ్యర్థిగా కింజరాపు
విశాఖ ఎంపీగా శ్రీభరత్ -ఎస్.కోట ఎమ్మెల్యేగా కోళ్ళ

(సూర్య బ్యూరో-విశాఖపట్నం) గురువారం విడుదల చేశారు. ఈ మూడో జాబితాలో ఉత్తరాంధ్ర లో ఇద్దరు ఎంపీ అభ్య ర్థులతో పా టు నలుగురు ఎమ్మెల్యే రానున్న ఎన్నికల్లో పోటీచే యనున్న అభ్యర్థుల మూడో జాబితాను టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు మిగతా 2లో



## వైసీపీలోకి 50 టీడీపీ కుటుంబాలు

- వైసీపీలోకి ఆహ్వానించిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్



2లో

## రాజకీయ నేతలతో పోలీసులు కలిస్తే కఠిన చర్యలు

సీపీ రవి శంకర్ హెచ్చరిక



విశాఖపట్నం, మార్చి 22, మేజర్‌న్యూస్ : పోలీసులు రాజకీయ పార్టీలకు అనుకూ లంగా ఉన్నట్టు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ ఎ. రవిశంకర్ హెచ్చరించారు. గురువారం పోలీసు సమావేశ మం దిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా 2లో

## 26 లోగా పెండింగ్ ఫారాలు పరిష్కరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



విశాఖపట్నం, మార్చి 22, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎన్నికలలో రాజకీయ పార్టీలు ప్రచారానికి అనుమతులు తప్పనిసరి అని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. రాష్ట్ర మిగతా 2లో

## 'దక్షిణ' టీడీపీలో చల్లారిన అసంతృప్తి

రాజీనామాను వెనక్కి తీసుకున్న గండి బాబ్జి
సముచిత స్థానం కల్పిస్తామంటూ నారా లోకేష్ హామీ
ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషిచేస్తానన్న బాబ్జి

(సూర్య బ్యూరో-విశాఖపట్నం)
విశాఖ దక్షిణ టీడీపీలో అసం తృప్తి చల్లారింది. ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోవడంతో.. ఆ పార్టీకి రాజీ నామా చేసిన మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి శాంతించారు. ఎట్టకేలకు టీడీ పీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌తో కలిసి టీడీపీ రాష్ట్ర మిగతా 2లో



## లోకం మాధవికి ఓటు బదిలీ గండం..?

గత ఎన్నికల్లో 7 వేల ఓట్లకే పరిమితం అయినా లోకం
లోకం కు సహకరించని తెలుగు దేశం క్యాడర్

విజయనగరం బ్యూరో, మార్చి 22మేజర్‌న్యూస్ :విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లోకం మాధవికి ఓటు బదిలీ గండం తప్పేటట్లు కనిపించడం లేదు. గత ఎన్నుకల్లో లోకం మాధవి నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి సుమారు 7వేల ఓట్ల ను సాధించారు. నియోజకవర్గం లో అత్యధిక ఓట్లు తెలుగుదేశం పార్టీ కి ఉన్నాయి. తెలుగు దేశం పార్టీ ఓట్లు జనసేన కు బదిలీ అవ్వడం చాలా కష్టమని రాజకీయ విశ్లేషణ కులు అంటున్నారు.గత ఎన్నికల్లో జనసేన పార్టీకి ఏడు వేల ఓట్ల కు పైగా వచ్చాయి. తెలుగు దేశం పార్టీకి గత ఎన్నికల్లో దాదాపు గా 70వేల కు పైగా వచ్చాయి. ఎక్కుగాగా వచ్చిన పార్టీ కి ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయిస్తే తక్కువ ఓట్లు వచ్చిన పార్టీ ఓట్లు బదిలీ అయ్యే అవకాశాలు ఉంటాయి.నెల్లిమర్ల నియోజకవర్గం లో తక్కువ ఓట్లు వచ్చిన లోకం మాధవి కి జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యే టిక్కెట్ లభించడం తో ఓటు బదిలీ గండం తప్పద నే వాదనలు వినిపిస్తున్నాయి. నెల్లిమర్ల నియోజకవర్గం లో బీసీ ఓట్లు ప్రధానంగా తూర్పు కాపు ఓటర్లు అధికంగా ఉన్నారు.బీసీ ఓట్లు ఉన్న నియోజకవర్గం లో ఓసి మహిళా అయినా మిగతా 2లో



## కూటమికి ఎదురు దెబ్బ

కూటమి నుంచి వైసీపీలోకి 50 మంది చేరిక.

అనకాపల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: కసింకోట మండలంలోని టీడీపి, జనసేన, బీజేపీ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుందరయ్యపేట, ఆనందపురం, లాలం కొత్తూరు గ్రామానికి చెందిన 50 మంది కూటమి నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. శుక్రవారం మండలంలో సుందరయ్యపేట, ఆనందపురం, లాలం కొత్తూరు గ్రామాల నుండి బైక్ ర్యాలీతో అనకాపల్లి వైసిపి పార్టీ కార్యాలయం వరకు వెళ్ళి అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిగతా 2లో



## ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి

వార్త 4లో

## జిల్లాలో ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరగాలి

వార్త 7లో

# 26 లోగా పెండింగ్ ఫారాలు పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ప్రధాన అధికారి ఎన్నికల నిర్వహణపై విజయవాడ నుంచి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపునకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫారం -7, ఫారం-8లను (షెడ్యూల్ విడుదల ముందు తేదీ నాటికి వచ్చిన దరఖాస్తులకు) చట్టబద్ధమైన విధానంలో మార్చి 26వ తేదీ లోగా పరిష్కరించాలని ఆదేశించారు. నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, చివరి నిమిషంలో హడావుడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దని, క్రమపద్ధతిలో వ్యక్తిగతంగా దాఖలు చేసిన ఫారం-6లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలకైనా, ఇంటింటి ప్రచారానికైనా ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. నేరుగా గానీ, ఎన్కోర్ (%జుఅఎశీతీవ%) పోర్టల్ ద్వారా గానీ అందే దరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనమతులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో సీజర్స్ అంశంపై ఎన్ఫోర్సుమెంట్ ఏజెన్సీలను అప్రమత్తం చేయాలని, జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను పటిష్టం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రతి రోజూ తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని, ఏమాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా విశాఖపట్టణం జిల్లాలో అనుసరిస్తున్న విధానాల గురించి, చేపడుతున్న చర్యల గురించి ఎం.సి.సి. జిల్లా నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ సీఈవోకు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ మూడవ జాబితాలో ముగ్గురు

మొదటిపేజీ తరువాయి

ప్రకటించింది. పార్లమెంటరీ పార్టీ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రకటించారు. ఎచ్చెర్ల మినహా విభజిత శ్రీకాకుళం జిల్లాలో అన్ని స్థానాలను తాజా జాబితాతో తెలుగుదేశం ప్రకటించినట్లు అయింది. తొలి జాబితాలోటెక్కలి అచ్చం నాయుడు ,ఇచ్ఛాపురం బెందాల అశోక్,ఆమదాలవలస కూన రవికుమార్, పేర్లను ప్రకటించగా రెండవ జాబితాలో నరసన్నపేట అభ్యర్థిగా బగ్గు రమణ మూర్తిని ప్రకటించారు. మూడో జాబితాలో శుక్రవారం ప్రకటించిన మూడు స్థానాలతో ఏడు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించిన అధిష్టానం 8వ నియోజకవర్గంలో ఎచ్చెర్ల ను ఎటు తేల్చలేదు. యువతకు ప్రాధాన్యం: రానున్న ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పిస్తానని చంద్రబాబు నాయుడు ముందే ప్రకటించడం అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలాస శ్రీకాకుళం పాతపట్నం నియోజకవర్గ అభ్యర్థులను యువత కోటాలో అవకాశం కల్పించాలని ఎంపీ రామ్మోహన్ నాయుడుతో శ్రీకాకుళం జిల్లా నుంచి నాలుగు స్థానాలు యువత అవకాశం లభించింది.

## వైసీపీలోకి 50 టీడీపీ కుటుంబాలు

నరసన్నపేట /సారవకోట మార్చి 22 (మేజర్ న్యూస్ ):సారవకోట మండలం తర్లి గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీకి చెందిన 50 కుటుంబాలు శుక్రవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రాజకీయ నేతలతో పోలీసులు కలిస్తే కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో ఆయన మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసుశాఖకు చెందిన అధికారులు, సిబ్బంది ఎవరైనా రాజకీయ పార్టీలకు అను కూలంగా వ్యవహరించినా, నాయకులతో సన్నిహితంగా ఉన్నా కఠిన చర్యలు తప్పవన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఇంటింటి ప్రచారానికి కూడా పోలీసుల అనుమతి పొందాలని స్పష్టం చేశారు. ప్రచారాలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు వంటి వాటికి అనుమతులు ఇచ్చేది రిటర్నింగ్ అధికారేనని, పోలీసులు మాత్రం ఎన్.ఒ.సి. ఇవ్వటం జరుగుతుందన్నారు. అనుమతులకు సువిధ యాప్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. సి- విజిల్ యాప్‌తో పాటు, డయల్ 100, 112కు ఫిర్యాదు చేస్తే వాటిని ఎం.సి.సి. బృందం పరిశీలిస్తుందని పేర్కొన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎం.పి.డి.ఒ., వీడియోగ్రాఫర్, పోలీసులు రంగ ప్రవేశం చేస్తారన్నారు. ఎన్నికల ఖర్చుపై మానటరింగ్ సెంటర్ ద్వారా సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై నిఘా ఉంచటం జరుగుతుందన్నారు. జిల్లాలో 728 వరకు ఉన్న లైసెన్సడ్ ఆయుధాలను ఎన్నికల నేపథ్యంలో స్టేషన్లలో డిపాజిట్ చేయించామన్నారు. స్టీల్‌ప్లాంట్ సమీపంలో గుర్తించిన నాటు తుపాకీల వ్యవహారంపై దృష్టి సారించామన్నారు. బీ ఇప్పటికే నగర పరిధిలో ఉన్న 635 మంది రౌడీ షీటర్లు, 103 మంది డీసీలు, 40 మంది కేడీలు, 1314 మంది సస్పెక్ట్ షీటు ఉన్న వారితో పాటు సుమారు 3200 మందిని బైండోవర్ చేశామన్నారు. ఈ సమావేశంలో జేసీపీ ఫకీరప్ప, డీసీపీలు సత్తిబాబు, మణికంత, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర నుంచి పలువురికి చోటు

మొదటిపేజీ తరువాయి

అభ్య ర్థులను ప్రకటించారు. శ్రీకాకుళం ఎంపీ స్థానం నుంచి కింజరాపు రామ్మోహన్‌నాయుడ్ని, విశాఖ ఎంపీ స్థానానికి మాత్కుపల్లి శ్రీభరత్‌ను ప్రకటించగా.. శ్రీకాకుళం జిల్లాలోని పలాస అసెంబ్లీ స్థానానికి గౌతు శిరీష, పాతపట్నంకు మామిడి గోవింద్‌రావు, శ్రీకాకుళంకు గొండు శంకర్, శృంగవరపుకోట(ఎస్.కోట)కు కోళ్ళ లలితాకుమారి పేర్లను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించారు. శ్రీకాకుళం ఎంపీ నియోజకవర్గం నుంచి గతంలో రెండు సార్లు విజయం సాధించిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు మూడో సారి ఎంపీగా పోటీచేస్తున్నారు. విశాఖపట్నం ఎంపీగా పోటీచేయనున్న శ్రీభరత్ 2019 ఎన్నికల్లో పోటీచేసి స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఇక ఎస్.కోట నుంచి అసెంబ్లీ స్థానానికి ప్రకటించిన కోళ్ళ లలితాకుమారికి ఈ పర్యాయం టిక్కెట్ వచ్చే అవకాశం లేదని భావించినప్పటికీ.. అందరి ఆలోచనలను పటాపంచలు చేస్తూ కోళ్ళ లలితాకుమారినే అభ్యర్థిగా ప్రకటించారు. ఎస్.కోట నియోజకవర్గంలో కోళ్ళ అప్పలనాయుడు కుటుంబానికి క్షేత్ర స్థాయిలో పట్టుంది. ఆ కుటుంబానికి చెందిన లలితాకుమారి అయితేనే సునాయసంగా గెలిచే అవకాశముంటుందని సర్వేల్లో స్పష్టమైంది. ఈ నేపథ్యంలో ఆ నియోజకవర్గం నుంచి పలుమార్లు విజయం సాధించిన కోళ్ళ లలితాకుమారికే ఈ సారి కూడా అవకాశం దక్కినట్టు తెలుస్తోంది.

## కూటమికి ఎదురు దెబ్బ

మొదటిపేజీ తరువాయి

మలసాల భరత్ కుమార్ సమక్షంలో పార్టీ కండువాలు ధరించి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైసిపిలోకి మరిన్ని చేరికలుంటాయన్నారు. పార్టీలో యువతకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. జనసేన, టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరిన కిల్లంపల్లి బ్రహ్మాజీ, బండారు సురేష్ కుమార్, రెడ్డి బాలాజీ, బండారు నాయుడు, మొల్లి గణేష్, పైల రమేష్, రావడ రాజు, అడిగర్ల మణికంత, బండారు చిన్న శ్రీను, పొన్నాడ రమణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మందల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామ రాజు, గ్రామ సర్పంచ్ బండారు వాసు, మాజీ సర్పంచ్ రాయవరపు ప్రకాష్, బండారు దండి నాయుడు, రుత్తల నాయుడు బాబు, రేఖ లక్ష్మణరావు, ఉడి అచ్చినాయుడు, బండారు సింహాచలం, రేఖ నాగరాజు తదితరులు ఉన్నారు

## 'దక్షిణ' టీడీపీలో చల్లారిన అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి

ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశారు. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులో భాగంగా విశాఖ దక్షిణం టిక్కెట్‌ను జనసేనకు కేటాయించారు. దీంతో.. నియోజకవర్గానికి టీడీపీ ఇన్‌చార్జ్‌గా వున్న గండి బాబ్జి ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనాదిగా వున్న నియోజకవర్గంలో టీడీపీని బలోపేతం చేసేందుకు కృషిచేసిన గండి బాబ్జికి.. పొత్తులో భాగంగా టిక్కెట్ గల్లంతైంది. ఒక విధంగా చెప్పాలంటే... నియోజకవర్గంలో టీడీపీకి పూర్వవైభవాన్ని తీసుకొచ్చారనే చెప్పాలి. అటువంటి నేతకు ఎమ్మెల్యే టిక్కెట్ లేకుండా పోయింది. ప్రత్యామ్నాయంగా మరో నియోజకవర్గంలో టిక్కెట్ కేటాయిస్తారేమో అనుకున్నప్పటికీ.. అదీకూడా లేకపోవడంతో తప్పని పరిస్థితిలో గండి బాబ్జి టీడీపీకి రాజీనామా చేశారు. అయితే... విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్.. గండి బాబ్జితో చర్చలు జరిపారు. పార్టీలో సముచిత స్థానముంటుందని నచ్చజెప్పారు. ఎట్టకేలకు గండిబాబ్జి శాంతించారు. శుక్రవారం శ్రీభరత్‌తో కలిసి గండిబాబ్జి.. లోకేష్‌ను కలిశారు. పార్టీ అధికారంలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. విశాఖ దక్షిణంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలని కోరారు. నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషిచేస్తానని గండి బాబ్జి.. లోకేష్ హామీ ఇచ్చారు.

## గంటా, బండారు భవితపై నీలి నీడలు..!

మొదటిపేజీ తరువాయి

వున్నప్పటికీ... బండారు సత్యనారాయణమూర్తి మాత్రం అధికార వైసీపీ తనదైనశైలిలో పోరాటం చేస్తూ వచ్చారు. ఎప్పటికప్పుడు అధికార పార్టీ నేతలపై విమర్శలు గుప్పిస్తూ... ఈ ఐదేళ్ళు వార్తల్లో వ్యక్తిగానే వున్నారు. అయితే మూడు జాబితాలు విడుదల చేసినప్పటికీ... ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఎచ్చెర్ల, చీపురుపల్లి, భీమిలి సీట్లు ఇంకా ప్రకటించ లేదు. అదేవిధంగా ఇప్పటికే పెందుర్తి సీటును పొత్తులో భాగంగా మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు కేటాయించడంతో అక్కడ మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తికి మొండిచేయే మిగిలింది. ఒకవిధంగా చెప్పాలంటే... బండారుకు చోటు కల్పించాలన్నా... నియోజకవర్గం కూడా లేకుండా పోయింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో టీడీపీ పరంగా దాదాపు నియోజకవర్గాలన్నింటిని ఇప్పటికే ప్రకటించేశారు.

భవితవ్యమేంటో..!

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భీమిలి టిక్కెట్ ఆశిస్తున్నారు. అయితే ఆయన్ను చీపురుపల్లి వెళ్ళి వైసీపీ నేత బొత్స సత్యనారాయణపై పోటీ చేయాలంటూ టీడీపీ అధిష్టానం కోరుతోంది. అందుకు గంటా అయిష్టత ప్రకటించారు. వాస్తవానికి బొత్సను గంటా గురూజీ అని పిలుస్తారంట. పైగా ఒకే సామాజిక వర్గ నేతలుగా వీరిద్దరి మధ్య స్నేహం కూడా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాను విశాఖ వదిలి వెళ్లలేనని గంటా తొలి నుంచీ చెప్పుకొస్తున్నారు. అయినప్పటికీ.. టీడీపీ అధిష్టానం మాత్రం చీపురుపల్లి నుంచి పోటీచేయాల్సిందే అంటూ స్పష్టంచేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే టీడీపీ మూడో జాబితాలో కూడా చీపురుపల్లి, భీమిలి సీట్లను ప్రకటించలేదని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. కాగా, బండారు కూడా కొన్నాళ్లగా అలక బూనారు. సీనియర్ అయిన తనతో మాట మాత్రమైనా చెప్పకుండా మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు పెందుర్తి అప్పగించడంపై ఆయన ఆగ్రహంగా ఉన్నారు. రెండ్రోజుల పాటు ఆయన అనుచరులు పెందుర్తిలోని నిరసనకు దిగారు. ఆయనింటి వద్ద కూడా ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో బండారు రాజకీయ భవిష్యత్తు ఏంటన్నది తేలాల్సి ఉంది.

## లోకం మాధవికి ఓటు బదిలీ గండం..?

మొదటిపేజీ తరువాయి

లోకం మాధవికి టిక్కెట్ కేటాయించడంతో బీసీ నాయకులు ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికి నెల్లిమర్ల నియోజకవర్గం లో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ అభ్యర్థి లోకం మాధవికి సహకరించడం లేదు. జనసేన పార్టీ సమావేశాల్లో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనకుండా సహాయ నిరాకరణ చేస్తున్నారు. దింతో జనసేన పార్టీ అభ్యర్థి లోకం మాధవి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. తెలుగు దేశం పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జీ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని అగ్రనేతలు అందరూ జనసేన పార్టీ అభ్యర్థి లోకం మాధవికి సహాయ నిరాకరణ చేస్తున్నారు. తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి కర్రోతు బంగార్రాజు టిక్కెట్ తనకే వస్తుందన్న ఆశతో ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గం లో బీసీ ఓటర్లు తక్కువ గా ఉన్నారు. నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంక్ ఉన్న తెలుగు దేశం పార్టీ ఓట్లు జనసేన పార్టీ అభ్యర్థికి బదిలీ అయితే తప్ప గెలుపు అంతా ఈజీ కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో జనసేన తెలుగు దేశం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లోకం మాధవికి ఓటు బదిలీ గండం నుంచి తప్పించుకుంటారా లేదా అన్నది తెలియాలంటే కొద్దీ రోజులు ఆగాల్సిందే..!

# సంగివలస ఎన్ఆర్ఐలో ప్రపంచ క్షయ దినోత్సవం

భీమునిపట్నం, మార్చి 22, మేజర్ న్యూస్ : ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్, సంగివలస కళాశాలలో ప్రపంచ క్షయ దినోత్సవం ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా డా. సున్నం సత్యశ్రీ , ఫార్మర్ ప్రొఫెసర్ %ఉ% హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్,రెస్పిరేటరీ మెడిసిన్ మరియు గౌరవ అతిధి గా ప్రేమ్ కుమార్, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్,రెస్పిరేటరీ మెడిసిన్, మెడికవర్ విచ్చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫాకల్టీ మరియు స్టూడెంట్స్ కి క్షయ నివారణ అవగాహనా సదస్సునుని నిర్వహించారు మరియు డా. సున్నం సత్యశ్రీ , "మాన్ విత్ ఏ గోల్డెన్ హార్ట్" అనే పుస్తకం ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డా. పి.వి. సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృష్ణ మూర్తి శాస్త్రీ , డా. భార్గవ్ ప్రసాద్,



హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ మరియు ఫాకల్టీ అఫ్ రెస్పిరేటరీ మెడిసిన్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ. పి. శివ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు.



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- ఎన్నికల ప్రచారంలో గ్రామ వాలంటీర్లు, జౌట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొంటే విధుల నుంచి తొలగిస్తామని మండల ఎంసీసీ నోడల్ అధికారిణి, ఎంపీడీవో జయఉమ తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎవరైన ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని, లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని ఆమె హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:-మండలంలోని అరుకు సంతబయలు పంచాయతీ కేంద్రంలోని జాతీయ రహదారిలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందిన సంఘటన. దీనికి సంబంధించి వివరాలు అరుకు సంతబయలు నేరుడువలస గ్రామానికి చెందిన మండకుర్తి రవికుమార్(34) తన ఇంటి నుంచి బయలుదేరి చెల్లెలి ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోవ డానికి కోసం మీ-సేవకు బయలు దేరారు. మీ-సేవ ప్రతినిధులతో సంప్రదించిన ఆయన చెల్లెలిని తీసుకురావ డానికి తన ఇంటికి స్కూటీపై బయలుదేరారు. స్కూటీపై బయలు దేరి వెళ్తుండగా అటువైపూగా వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రక్తం మడుగులో అక్కడిక్కడే మృతి చెందారు. మృతుడికి తల్లిదండ్రులతోపాటు అన్న, చెల్లెలు ఉన్నారు. విశాఖపట్నంలోని ప్రైవేటు దుకాణంలో మృతుడు కంప్యూటర్ల మరమ్మతు పనులు చేస్తూ ఉపాధిని పొందుతున్నారు. మృతుడి ఇంటికి 100 మీటర్ల దూరంలో జరిగిన సంఘటనతో కుటుంబీకులు మృతదేహం వద్ద చేరుకుని బోరున విలపించారు. సంఘటన స్థలంలో చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని అరకు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వంగలపూడి అనిత పై వచ్చిన వార్త అవాస్తవం



పాయకరావుపేట మార్చి 22 మేజర్ న్యూస్.లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత షాపింగ్ మాల్ ఓపెనింగ్ చేసినందుకు లక్ష రూపాయలు నగదు,50 లక్షల విలువగల చీరలు తీసుకున్నారని వే టు ఎస్ఎంఎస్ లో వచ్చిన వార్త పూర్తిగా అవాస్తమని పాయకరావుపేట లక్కీ షాపింగ్ మాల్ స్టోర్ మేనేజర్ జీ.రమేష్ విలేకరులకు తెలిపారు.యాజమాన్యం ఆహ్వానం మేరకు వంగలపూడి అనిత అందరితో పాటు ప్రారంభోత్సవానికి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి శుభాకాంక్షలు తెలిపి వెళ్లారని అన్నారు.వంగలపూడి అనిత పై బురద జల్లే కార్యక్రమంలో భాగంగా ఆమెకు ఉన్న మంచి పేరు చెడగొట్టడానికి ఇటువంటి తప్పుడు వార్తను పోస్ట్ చేశారని తెలిపారు.తప్పుడు వార్తను పోస్ట్ చేసిన వ్యక్తి పై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## పుట్ట గొడుగులకు గిరాకీ.



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండలంలో శుక్రవారం జరిగిన అరుకు వారపు సంతలో గిరిజనులు పండించిన పుట్ట గొడుగులకు బాగా గిరాకీ ఏర్పడింది. రుచికరంగా ఉండటంతో పుట్ట గొడుగులను ఎగబడి కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో కవరులో రూ.100లు చొప్పున గిరిజనులు విక్రయించారు. అరకులోయ మండలంలోని నడిమివలస గ్రామానిక చెందిన ఓ గిరిజనుడు సంతలో పుట్ట గొడుగులను తీసుకొచ్చి విక్రయించారు. స్వయం ఉపాధికి ఇంట్లో సమీపంలో పుట్ట గొడుగుల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తద్వారా కాపుకొచ్చిన పుట్ట గొడుగులను కవరులో రూ.100ల చొప్రాయన విక్రయించారు. మన్యం పుట్ట గొడుగుల్లో పోషకాలు ఉండడంతో ఎగబడి కొనుగోలు చేశారు.

## అనంత పద్మనాభస్వామి తెప్పోత్సవానికి అంతా సిద్ధం.



పద్మనాభం,మార్చి22,మేజర్ న్యూస్ : పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి కళ్యాణోత్సవాలలో బాగంగా ఈ నెల 23వ తేదీ రాత్రి జరగనున్న అనంతుని తెప్పోత్సవానికి అన్ని ఏర్పాట్లును ఆలయ అధికార బృందం, ఉత్సవ కమిటీ పూర్తి చేసింది. ఈ తెప్పోత్సవం జరగడానికి కన్నయ్య కోనేరును వారం రోజుల నుండి శుభ్రం చేయించారు. అలాగే నీటితో కోనేరును నింపారు. ఇప్పటికే చింతలవలస వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ఈ తెప్పను రప్పించారు.కోనేరు చుట్టూ విద్యుత్ కాంతులను ఏర్పాటు చేశారు. ఈ తెప్పోత్సవంను విజయవంతం చేయాలని కోరారు.

## చీమాలపల్లిలో జాతీయ పోషకాహార పక్షత్సవాలు

అచ్చుతాపురం మార్చి 22 మేజర్ న్యూస్.. మండలంలో చీమాలపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం టాటా ట్రస్ట్, ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో పోషకాహార పక్షత్సవాలు నిర్వహించారు.చిరు ధాన్యాలతో వంటలపోటీలు నిర్వహించారు.చిరుదాన్యాలు ఆకుకూరలు గురించి అవశ్యకత గురించి తెలియజేశారు.చిరు ధాన్యాలు వాడటం వల్ల గర్భిణులకు, బాలింతలకు రక్త హీనత నివరహించవచ్చుని ఆరోగ్య కారమైన బిడ్డను సమాజానికి అందిసిస్తామని అన్నారు.అనంతరం వంటలు పోటీలను నిర్వహించారు.వారికి బహుమతిలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కో ఆర్డినేటర్ ఎమ్ హారిక,ఎ ఎన్ ఎమ్ దేముడుమ్మ,ఎ డబ్యు డబ్యు లక్ష్మి, ఎమ్ పి యుపి స్కూల్ ఉపాధ్యాయురాలు అరుణ,కె.శివలక్ష్మి,అశా శ్రావణి గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### భీమిలి అసెంబ్లీ టికెట్టు

## జనసేన పార్టీ సందీప్ కు ఇవ్వాలి



భీమునిపట్నం, మార్చి 22, మేజర్ న్యూస్ : భీమిలి నియోజవర్గం అసెంబ్లీ టికెట్ భీమిలి జనసేన ఇంచార్జ్ సందీప్ కే ఇవ్వాలని జీవీఎంసీ 2వ వార్డు అధ్యక్షులు నీలాపు శంకర్ రెడ్డి ఒక ప్రకటన లో పవన్ కళ్యాణ్ ని కోరారు. ఎందుకు అంటే పంచకర్ల సందీప్ భీమిలి యువత భవిష్యత్తు అతను మార్చగలరు. భీమిలి ప్రజలు కోసం 18 కేసులులో బలి అయ్యారు.పాండ్రంకి వంతెన గురించీ పోరాడారు. ఏర మట్టి దిబ్బలు గురించీ పోరాడారు.మూలకుద్దు ఓడరేవు కోసం, రుషి కొండ గురించీ, చిట్టివలస జూట్ మిల్లు గురించీ, అంగన్వాడీ సమస్యలు, సింహాచలం భూములు గురుంచి, దివిస్ తీసుకొని పోతున్న నీటి కోసం, కూలిపోతున్న ప్రభుత్వ పాఠశాలలు గురించీ, యువత కి ఉద్యోగం ఉపాధి గురించి పోరాడారు.గత 5 సంవత్సరాల లో భీమిలిలో ప్రజల్లో జనసేన జండా నీ తీసుకోని వెలినా వ్యక్తి సందీప్. భీమిలి ఎమ్.ఎల్. ఏ. టికెట్ సందీప్ కు శంకర్ రెడ్డి పత్రికా ముఖంగా పవన్ కళ్యాణ్ ని కోరారు

## 31లో గా డిఅండ్ ఒ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించాలి

భీమునిపట్నం, మార్చి 22, మేజర్ న్యూస్ : జీవీఎంసీ జోన్ 1, భీమిలి పరిధిలో వ్యాపారస్తులు మీరు చెల్లించవలసిన డి అండ్ ఒ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఈ నెల 31 వ తేదీ లోగా 25 శాతం అపరాధ రుసుముతో చెల్లించాలని భీమిలి జీవీఎంసీ ఏ. ఎమ్. ఒ. హెచ్. శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ ఫీజు తో పాటుగా 50 శాతం అపరాద రుసుము తో ఏప్రిల్ 1 వ తేదీ నుండి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. లైసెన్స్ ఫీజు చెల్లించకుండా కొనసాగించిన వ్యాపారస్తులు కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు వారి నుండి పొందిన అనుమతులు రద్దుపరచుటకు సిఫారసు చేయడంజరుగుతుందని హెచ్చరించారు.

## ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవ సందర్భంగా సుదర్శన హెూమం



భీమునిపట్నం, మార్చి 22, మేజర్ న్యూస్ : స్థానిక కృష్ణా కాలనీ కొండపై గల శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవ సందర్భంగా శుక్రవారం ఉదయం 10.00గంటలకు గుగ్గిళ్ల. వెంకట పార్వతీషం, శ్రీమతి సుజాత దంపతుల ధన సహాయంతో సుదర్శన్ హెూమం ప్రధాన అర్చకులు జి. అప్పలచార్యులు ఆధ్వర్యంలో జరిగింది. సాయంత్రం ధోపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గాడు అప్పలనాయుడు, గాడు చిన్ని కుమారీలక్ష్మి, ఏ.. నాగరాజు, రేలంగి వెంకట అప్పలనారసయ్య, చందు, ఎం. సత్యానందం, కె. ముత్యాలరావు, కె. సన్నిబాబు, ఎం. శంకర్, ఏ . శ్రీను, గాడుఆనంద్, కె. అప్పన్న, హెచ్ . హరి పాలుగోన్నారు

## ఓటు హక్కను వినియోగించు కోవాలి

### తునివలస గ్రామంలో అధికారులు ర్యాలీ

పద్మనాభం,మార్చి22,మేజర్ న్యూస్: ఈ సంవత్సరం మేనెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మండలంలో తునివలస గ్రామంలో మండల పరిషత్, రెవిన్యూ, పోలీసు,గ్రామ సచివాలయ అధికారులు, వి.ఆర్.ఒ.లు, వి.ఆర్.ఎ.లు,కార్యదర్శులు అవగావన ర్యాలీ నిర్వహించారు.ఓటర్లు ఎటువంటి భయభ్రాంతులు చెందకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటును వినియోగించుకోవాలని వారు సూచించారు.అయితే గత 2019 ఎన్నికలలో ఈ గ్రామంలో తక్కువ శాతం ఓటు నమోదయందని ,దీంతో ఈ గ్రామంలో అన్ని శాఖల అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని అధికారులు చెప్పారు. సాయంత్రం బొత్సపేట, పొట్నూరు, మద్ది,అనంతవరం గ్రామాలలో పోలీసులు,రిజర్వుడు దళాలు కావాత్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు వెంకట్రావు, ఎంపిడిఒ శైలజ, సి.ఐ.శ్రీధర, ఎస్.ఐ. సురేష్,ఆర్.ఐ.కోటీశ్వరరావు,పాల్గొన్నారు

17 సూర్య
శ్రీకాకుళం

# ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ వెల్లడి



(శ్రీకాకుళం, మార్చి, 22( మేజర్ న్యూస్ ): జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ శుక్రవారం వెల్లడించారు. నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న సమావేశాలకు, లౌడ్స్పీకర్లకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. తాత్కాలికంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా, ప్రచారాలకు వినియోగించే వాహనాలకు, వీధుల్లో నిర్వహించే సమావేశాల లౌడ్స్పీకర్స్, సభా వేదిక / బారికేడ్ లు ఏర్పాటు చేసినా, అంతర్జిల్లాలలో తిరిగే వాహనాలు, ఇంటింటా ప్రచారానికి, ర్యాలీలకు అనుమతులు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు ఒక వాహనానికి నియోజకవర్గంలో తిరగడానికి తీసుకున్న అనుమతి ఆ నియోజకవర్గంలో తిరగడానికి మాత్రమే ఆ వాహనాన్ని వినియోగించాలన్నారు. లౌడ్స్పీకర్స్ తో ఉన్న వాహనాలకు, పాంప్లేట్స్ (కరపత్రాలు) పంపిణీకి, బేనర్లు, పార్టీ జెండాలు పెట్టేందుకు, పోస్టర్లు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలన్నా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఆన్ లైన్ లో అనుమతులు కావాలంటే 48 గంటలు ముందు సువిధలో ఏప్ లో గాని, ఆఫ్ లైన్ లో సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసి 24 గంటల్లో అనుమతి పొందవచ్చన్నారు. ఆయా రాజకీయ పార్టీలు గమనించి పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమంకైనా అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు

## నేచర్ సేవ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం




నరసన్నపేట, మార్చి 22, మేజర్న్యూస్: మార్చి 22 "ప్రపంచ నీటి దినోత్సవము" సందర్భంగా నరసన్నపేట మండలం గొట్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో నీటి వినియోగం, నీరు పొదుపు, భవిష్యత్ నీటి అవసరాలపై విద్యార్థులకు చైతన్య అవగాహన సదస్సు ప్రముఖ స్వచ్ఛంద సంస్థ "నేచర్ సేవ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, సంఘము సభ్యులు రంజిత్ కుమార్, కృష్ణ, శాంతారావు, శ్రీధర్, వాసు, జయసూర్య పాల్గొన్నారు.

# మీలో ఒక్కడిని ఆదరించండి..

## : టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, మార్చి 22, మేజర్న్యూస్: నరసన్నపేట నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి నరసన్నపేట పట్టణంలోని జగన్నాధపురం, పెద్దపేట వీధులలో మిత్రపక్షాలు బిజెపి జనసేన నాయకులతో కలిసిఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. నరసన్నపేట నియోజకవర్గ పట్టణ అభివృద్ధికి గతంలో చేసిన అభివృద్ధి కొనసాగింపు చేందుకుతనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ, తెలుగుదేశంపార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, రాబోయే ఎన్నికల సమరంలో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను మీలో ఒకడిగా భావించి ఆదరించి అభిమానంతో ఓటుతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిస్తామని రమణమూర్తి అన్నారు. ఈ ప్రచారంలో జనసేన బీజేపీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

### సి.ఐ , బి.ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీస్ కవాత్



నరసన్నపేట, మార్చి 22, మేజర్న్యూస్: నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. ప్రసాద రావు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ బాబు, పోలీస్ సిబ్బందితోపాటు పారా మిలటరీ కేంద్ర బలగాలతో నరసన్నపేట పట్టణంలో శుక్రవారం సాయంత్రం పోలీస్ కవాతు నిర్వహించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో ప్రజలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల్లో పాల్గొని నిర్భయంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ కవాతు నిర్వహించారు. ఎన్నికలలో హింసకు తావు లేకుండా భద్రతాపరమైన చర్యలు చేపట్టినట్లు, ప్రజలందరూ స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ వారికి సహకరిస్తుందని, ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా సి.ఐ, బి.ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు.

# కోడ్ ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్



శ్రీకాకుళం, మార్చి 22, మేజర్న్యూస్: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టి కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిల్లాని సమన్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంసిసి అమలు బృందాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కోడ్ ఉల్లంఘన సంఘటనలకు స్థానిక అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎంసిసి, ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల బృందాలు సంబంధిత ఆర్ఓ క్రిందనే పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి సువిధ వెబ్సైట్, యాప్ ల ద్వారా మాత్రమే అనుమతులు జారీ చేయాలని, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సుమారు 19 రకాల అనుమతులను జారీ చేస్తారని, ఆయా రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఆన్లైన్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలు, ప్రచారం, వాహనాలు తదితర అన్నిటికీ అనుమతులు తప్పక అవసరమని, దరఖాస్తు చేసిన వెంటనే వీలైనంత త్వరగా అనుమతులు జారీ చేయాలని ఆదేశించారు. ఇంటింటి ప్రచారానికి కూడా అనుమతి ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి జీతం, వేతనం, లేదా గౌరవ భృతి తీసుకొనే ప్రతీ ఒక్కరికీ నియమావళి వర్తిస్తుందని, వారు రాజకీయ పార్టీల కార్యకలాపాల్లో, ప్రచారాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన రవాణా వాహనాలను సమకూర్చడంలో జాప్యం చేయరాదని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని నివేదికలు నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో అందజేయాలని, పోస్టల్ బ్యాలెట్ విధానంపై ఉద్యోగులందరికీ సూచనలు ఇవ్వాలన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, గడిచిన ఎన్నికల్లో ఓటింగ్ తక్కువగా నమోదైన గిరిజన ప్రాంతాలతో సహా రానున్న వారం రోజుల్లో స్వీప్ కార్యక్రమాలను చేపట్టి వచ్చే ఎన్నికల్లో కనీసం మూడు నుంచి ఐదు శాతం ఓటింగ్ పెరిగేలా కృషి చేయాలని చెప్పారు. పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్ సిస్టంలో సిబ్బంది వివరాలను ఎడిట్ చేసేందుకు చివరి అవకాశం ఇస్తున్నామని అన్నారు. ఓటర్ కార్డుల పంపిణీ శత శాతం పూర్తి కావాలని, సి విజిల్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, అన్ని టీములు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, ఆర్డీవో సిహెచ్.రంగయ్య, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ రాణీ మోహన్, సిపిఒ ప్రసన్న లక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, డిటిసి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, సెబ్ అధికారి తిరుపతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుబ్బారావు, ఔషధ నియంత్రణ శాఖ ఏడీ చంద్రరావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావు, డీపీవో వెంకటేశ్వర్లు, గడ్డెమ్మ, చల్లా ఓబులేసు, నగేష్, చిట్టి రాజు, తదితర అధికారులు హాజరయ్యారు.

## ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులచే సోషల్ అవేర్నెస్ హౌస్ హోల్డ్ సర్వే




నరసన్నపేట, మార్చి 22, మేజర్న్యూస్: నరసన్నపేట మండలం సత్యవరం గ్రామంలో ఎల్ వి ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ క్యాంపు లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే గ్రామంలో సోషల్ అవేర్నెస్ హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో విద్యార్థులతో పాటు, కళాశాలప్రిన్సిపల్ ప్రసాదరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం పిఓ మోహన రావు పాల్గొన్నారు. అనంతరము రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు డి. కోటేశ్వరరావుభారత రాజ్యాంగము విధివిధానాల పట్లవిద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నీటి వినియోగం, నీటి పొదుపు మన బాధ్యత,భవిష్యత్ తరాలకు నీటి ఆవశ్యకత అనే అంశాలపై ఎల్విఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం. ప్రసాదరావు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్విఆర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సూర్య 17వ పార్వతీపురం

# గిరి పుత్రులకు వైద్య పరీక్షలు



**పార్వతిపురం రూరల్, మార్చి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని డోకి సేల పిహెచ్సి పరిధిలో గల వివిధ గ్రామాల గిరిజనులకు వైద్యులు కే. సూర్య కౌశిక్ ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో జ్వరతులైన గిరిజనులు రావడంతో ఆయన ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రక్త నమోనాలు కూడా సేకరించారు. ప్రధానంగా పీహెచ్‌ఏ పరిధిలో అనేక గిరిజన గ్రామాలు ఉన్నాయి. వైద్యం కోసం వచ్చిన గిరిజనులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులతో పాటు పలు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. అలాగే గర్భిణీలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారిలో అవగాహన కల్పించారు. గతంలో గరుగుబిల్లి మండలంలోని 104 లో మూడేళ్లపాటు వైద్యులు గా సేవలు అందించిన కౌశిక్ ప్రస్తుతం పిహెచ్సి వైద్యులుగా కొన సాగుతున్నారు .ఆ యనతోపాటు మరో వైద్య రాలు కూడా ఉన్నారు. వీరు ఇరువురు కలిసి పీహెచ్ కి వస్తున్న రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందిస్తున్నారు.

# వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### పార్వతీపురం ఎంఈఓ 1 సామల సింహాచలం

**పార్వతిపురం, మార్చి 22, మేజర్‌న్యూస్:** వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పార్వతీపురం మండల విద్యాశాఖాధికారి 1 సామల సింహాచలం అన్నారు. శుక్రవారం ఆయన నర్సిపురం లోని మూడు ఎంపీపీ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. టీచర్ల డైరీలను, లెస్సన్ ప్లాన్స్ తనిఖీ చేశారు. వర్క్ బుక్స్ పరిశీలించారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని, వర్క్ బుక్ కరెక్షన్స్ కూడా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో తెలుగు, ఆంగ్ల పాఠ్యఅంశాలను చదివించారు. చక్కగా చదివిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు లెర్న్ ఏ వర్డ్ పదాలను ప్రతి రోజు చదివించాలన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా సమయం కేటాయించి బోధించాలని టీచర్లకు సూచించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించి బోధన చేసినట్లయితే పిల్లలకు చక్కగా అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎం లు శారద, గుడ్ల అమ్మాజీ, సీఆర్ఎంటి శిరీష , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో సాలూరు నియోజకవర్గం

### - గిరి సీమల్లో రహదార్లు, వంతెనలు అభివృద్ధి
### - పట్టు వదలని విక్రమార్కుడు డిప్యూటీ సీఎం రాజన్న

**పాచిపెంట, మార్చి 22, మేజర్‌న్యూస్:** పట్టు వదలని విక్రమార్కుడు లా సాలూరు నియోజకవర్గం అభివృద్ధికి డిప్యూటీ సి ఎం పీడిక రాజన్న దొర కృషి చేసారు. గత రెండేళ్లు గా ఎత్తయిన గిరిశిఖర సీమల్లో అభివృద్ధి పరుగులు తీస్తుందంటే అది రాజన్న దొరకే సాధ్యమని పలువురు నీరజనాలు పలుకుతున్నారు. తాను ప్రజా ప్రతినిధిగా అడుగెట్టిన అప్పటినుండి నిత్యం అభివృద్ధి పైనే దృష్టి సారించి సాలూరు నియోజకవర్గంలో పాచిపెంట, మక్కువ, సాలూరు, మెంటాడ మండలాలలో దాదాపు పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి పెట్టారు. ఇటీవల కాలంలో సాలూరు నియోజకవర్గం పాచిపెంట, సాలూరు, మక్కువ, మెంటాడ మండలాల్లో పూర్తి చేసిన వంతెనలు, రహదారులు ప్రారంభోత్సవాలు చేశారు. నూతన పనులు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు. ప్రస్తుతం గిరిశిఖర సీమల్లో రహదారులు, వంతెనలు ఇతర సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలలో వెలుగులు నింపారు. వైసిపి ప్రభుత్వం ప్రతినిధిగా మండల ప్రజలకు అందిస్తున్న మార్కు పరిపాలన అంటే ఇదే. పాచిపెంట మండలంలో మోసూరు సమీప ఒట్టిగెడ్డ పై 7.60 కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం చేపట్టారు. అలాగే మాతమూరు నుంచి తాడూరు వెళ్లే మార్గమధ్యలో ఒట్టి గెడ్డపై 9.80 కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం చేపట్టారు. ఈ రెండు వంతెనలు నిర్మాణాలతో వేలాది రైతులు, ప్రయాణికులు, దూర ప్రాంతాలు వెళ్లి చదువుకునే విద్యార్థులుకు పూర్తిగా సమస్యలు తొలుగాయని స్థానికులు చెప్పుకొని వారి కష్టాల నుంచి గట్టెక్కించిన ఆ మహెూన్నతమైన వ్యక్తి సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్న దొరకు ఆయా గ్రామాల ప్రజలు ఎక్కడా లేనివిధంగా ఆయనను సత్కరించారు. పల్లకిలో ఊరేగించారు. సాలూరు నియోజకవర్గం లో 1100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అందులో కొన్ని పనులు పూర్తయ్యాయి. మరికొన్ని చివరి స్థాయికి చేరుకున్నాయి.అలాగే గొట్టూరు పంచాయతీ ఆలూరు సమీపంలో ధార గెడ్డపై 7.45 కోట్ల రూపాయలతో గిరిజన ప్రజలు రాకపోకలుకు ఇబ్బంది లేకుండా వంతెన నిర్మాణం జరుగుతుంది. ఆ పనులను ఇటీవల డిప్యూటీ సీఎం రాజన్న దొర పనులకు శంకుస్థాపన చేసి పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగే విధంగా చర్యలు చేపట్టారు. మరో నెల రోజుల్లో పనులు పూర్తయ్యే విధంగా చురుగ్గా సాగుతున్నాయి. మోదుగ గిరిజన గ్రామానికి ఐదు కిలోమీటర్లు రహదారులు నిమిత్తం 4.03 కోట్ల రూపాయలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అలాగే నీలం వలస గిరిజన గ్రామం నుంచి గుమ్మడి గూడ గిరిజన గ్రామానికి 7 కోట్ల రూపాయలు తో సుమారు 8 కిలోమీటర్లు రహదారి నిర్మాణం పూర్తి చేసి గిరిజన ప్రజలకు అప్పగించారు. అంతేకాకుండా మోదుగ గిరిజన గ్రామానికి ఊబి గుడ్డి, సేరి గుడ్డి గ్రామాల మీదుగా రహదారి నిర్మాణం చేపట్టారు. మధ్యలో వంతెనలు నిర్మాణం పూర్తి చేశారు. అలాగే పాచిపెంట మండలం నుంచి సాలూరు మండలం లో వున్న రొడ్డవలస నుంచి ఖరడా వలస గిరిజన గ్రామానికి 4 కోట్ల 96 లక్షలు రూపాయలు తో రహదారి నిర్మాణం చేపట్టి అజూరు, కుంబివలస, కంకణాపల్లి గ్రామాల ప్రజలు చిరకాల కోరిక తీర్చి ఆయా గ్రామాల ప్రజలు కు దేవుడయ్యా రు. పెద్ద రహదారులు, వంతెనలు నిర్మించిన ప్రభుత్వం వచ్చే ఎన్నికలుకు ప్రజలు వద్దకు వెళ్లి మేము అభివృద్ధి చేసి చూపించా మని చెప్పి మరల ఓట్లు అడుగుతా మని డిప్యూటీ సీఎం దొర చెబుతున్నారు. ఆయన పై ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణను తిప్పి కొట్టారు. వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపడుతుంటే అభివృద్ధి జరగలేదని ప్రతిపక్షాలు ఆరోపించడం ఎంతవరకు సమంజసమని అంటున్నారు. చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే నిదర్శనమని పలువురు ప్రతిపక్షాలను దుయ్యబడుతున్నారు. గత 15 ఏళ్ళ క్రితం పాచిపెంట మండలం కంటే నేడు అన్నింటిలో అభివృద్ధి చెంది ప్రగతి పథంలో నడుస్తోందనేది ఈ వంతెనలు రహదారులు సాక్ష్యాలుగా నిలుస్తాయి. ఇటీవల కాలంలో పాచిపెంట మండలానికి రోజు తప్పించి రోజు డిప్యూటీ సీఎం రాజన్న దొర పర్యటించి పలు అభివృద్ధి పథకాలు ప్రారంభోత్సవాలు, మరికొన్ని శంకుస్థాపనలు చేస్తున్నారు. మరికొన్ని నెలలకు పాచి పెంట మండలాన్ని పూర్తిస్థాయి అభివృద్ధి మండలంగా చూడొచ్చని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నిజాయితీగా పరిపాలన చేసే నిత్యం ప్రజల పక్షాన నిలిచి నియోజకవర్గం అభివృద్ధి కారకుడైన ప్రభుత్వం ప్రతినిధి రాజన్నదొర మార్కు పరిపాలనకు పలువురు గిరిజనులు, గిరిజనేతరులు జేజేలు పలుకుతున్నారు. అందుకేనేమో వరుసగా నాలుగు సార్లు ఆంధ్ర రాష్ట్రంలో ఏ ఒక్క గిరిజన వ్యక్తి సాధించని ఘనత సాధించి సాలూరు నియోజకవర్గం లో చరిత్రకి ఎక్కారు. నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా పేరుగాంచారు. మరలా వచ్చే ఎన్నికల్లో కూడా గెలుపు పవనాలు వీయడానికి ఆయన చేసిన అభివృద్ధి దోహదపడుతుందని పలువురు వైసిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇది కాదా అభివృద్ధి అని వైసీపీ నాయకులు ప్రతిపక్షాలకు గుర్తు చేస్తున్నారు. ఇంకా పాచిపెంట నుంచి గురువునాయుడు పేట వరకు 4.7 కోట్ల రూపాయలు తో పాచిపెంట ప్రధాన రహదారి నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని డిప్యూటీ సీఎం చెబుతున్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయమని, వై సి పి గెలుపు కు అభివృద్ధి మూల మంత్రమని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## సమస్యాత్మక గ్రామాలలో
# కేంద్ర బలగాలు మొహరింపు

**పాచిపెంట, మార్చి 22, మేజర్‌న్యూస్:** మండలంలో గల సమస్యాత్మక గ్రామాలైన విశ్వనాధ పురం, మంచాడ వలస, పి కొన వలస గ్రామాలలో శుక్రవారం ఎస్సై పి నారాయణ రావు ఆధ్వర్యంలో ఆర్ పి ఎఫ్ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎస్ ఐ పి నారాయణరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాలలో ఎటువంటి అసంఘటిత కార్యకలాపాలు మరియు గొడవలు, కొట్లాటలు జరగనీయకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు భాగంగా సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలను మొహరంపచేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. అలాగే సార్వత్రిక ఎన్నికలు జరిగేంతవరకు మండలంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది మరియు ఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## 11 మంది వాలంటీర్లను
# తొలగించిన రిటర్నింగ్ అధికారి



**పాచిపెంట, మార్చి 21, మేజర్‌న్యూస్:** మండలంలో పాంచాలి గ్రామానికి చెందిన 11మంది వాలంటీర్లను సాలూరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు వారిని విధుల నుండి తొలగించడం జరిగిందని ఎంపీడీవో పి లక్ష్మీకాంత్ తెలిపారు. మండలంలో గల పాంచాలి గ్రామానికి చెందిన ఈ 11 మంది వాలంటీర్లు ఈ నెల 19వ తేదీన వివిధ రాజకీయ కార్యకలాపాలలో పాల్గొన్నందున వీరు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడంపై వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇకమీదట ఎవరైనా వాలంటీర్లు రాజకీయ పార్టీల కార్యకలాపాలలో పాల్గొనడం జరిగితే అట్టివారిపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయని ఎంపీడీవో సూచించారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో ఎన్నికలు సజువుగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## చెక్ పోస్టులను తనిఖీ చేసిన
# ఏ ఎస్ పి సునీల్ సోరేన్



**పాచిపెంట, మార్చి 21, మేజర్‌న్యూస్:** మండలంలో ఆంధ్ర ఒడిస్సా ఇరు రాష్ట్రాల సరిహద్దు గల పి.కొనవలస చెక్ పోస్టు మరియు పద్మపురం చెక్పోస్టను పార్వతిపురం మన్యం జిల్లా ఏ ఎస్ పి సునీల్ సోరేన్ గురువారం క్షుణ్ణంగా వాహనాలను తనిఖీలు నిర్వహించారు. సార్వత్రిక శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా సరిహద్దు చెక్పో స్టుల వద్ద క్షుణ్ణంగా వాహనాలును పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని సి బ్బందికి సూచనలు అందజేశారు. అలాగే మండలంలో గల సమస్యాత్మక గ్రామాలను గుర్తించి శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం పద్మాపురం, పెద్దవలస, ఈతమాను వలస పలు గ్రామాలలో పోలింగ్ బూతులను పరిశీలించారు. ఏ ఎస్ పి వెంట ఎస్సై పి నారాయణ రావు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఝాన్సీ, అవంతికి బ్రహ్మరథం



భీమునిపట్నం రూరల్, మార్చి 22, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా 5వ రోజైన శుక్రవారం విశాఖ ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ కలిసి భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి చేపట్టిన ఎన్నికల ప్రచారం అంగ రంగ వైభవంగా జరిగింది. బొత్స ఝాన్సీ, అవంతి శ్రీనివాసరావులకుతాళ్ళవలస పంచాయతీ నాయకులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. చిల్ల హరి గజమాలతో ముఖ్య అతిథిలు కు ఆహ్వానం పలికారు. అనంతరం బోని సన్నిబాబు ఆధ్వర్యంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కి పూల మాలలు వేసి జైభీమ్ జైజైభీమ్ నినాదాలతో హోరెత్తించారు. గత ప్రభుత్వాలు పాలనలో మేమంతా లంచాలు తో దళారీ వ్యవస్థ తో నరకం చూసామని వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా వద్దకే ప్రతి పథకం ప్రతి సేవలు అందుతున్నాయని మా వార్డు లో మీరు మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసారని.. మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్నరావాలని కోరుకుంటున్నామని ముక్త కంఠంతో కోరారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ నేను కూడా విశాఖ జిల్లా ఆడనడుచునే అని,మీ అందరితో నాకు రాజకీయ పరంగా కాకుండా సొంత గడ్డ గా మంచి అనుబంధం ఉందన్నారు. పదవి అంటే అధికారంగా కాకుండా ప్రజలకు మంచి సేవలు అందించే విధంగా ఉండాలన్నదే నా అభిప్రాయమన్నారు. విశాఖ జిల్లా రాజధానిగా అయితే ఉత్తరాంధ్ర బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళవలస వైసిపి శ్రేణులు,

## సాకేతపురంలోని వార్డ్ కార్పొరేటర్ ముర్రే వాణి నానాజీ



విశాఖపట్నం, మార్చి 22 మేజర్‌న్యూస్: సాకేతపురంలో ఎం ఎం ఓవరీ స్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారు శుక్రవారం ఉదయం 50 ఏడవ వార్డు సాకేతపురంలోని వార్డ్ కార్పొరేటర్ ముర్రే వాణి నానాజీ గారి ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకుడు ప్రసాద్ గారి ఎం ఎం ఓవరీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభంలో శ్రీ ఆనంద్ కుమార్ గారు పాల్గొన్నారు..చ ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్థానిక నాయకులు బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి గారు, పల్లా ఏర్న్ కుమార్ గారు, గోవింద్ , గుణేశ్వరరావు,నాయుడు, కృష్ణవేణి,రామకృష్ణ గారు, హేమ గారు ,సీనియర్ నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రచారానికి అనుమతి తప్పనిసరి



పార్వతీపురం, మార్చి 22,, మేజర్‌న్యూస్: ఎన్నికలలో రాజకీయ పార్టీలు ప్రచారానికి అనుమతుకు తప్పనిసరని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజకీయ పార్టీలు చేసే ఇంటింటి ప్రచారంతో సహా ఎటువంటి ప్రచారానికి అయినా అనుమతులు ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటు వంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతితప్పని సరిగా పొందాల్సి ఉందన్నారు. నేరుగా గానీ, ఎన్కోర్ (%జుఅఎశీఔవ%) పోర్టల్ ద్వారా గానీ అందే ధరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనమతులను మంజూరు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో సీజర్స్ అంశంపై ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలను అప్రమత్తం చేయాలని, జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను పటిష్టపర్చాలన్నారు. ప్రతి సరిహద్దు చెక్ పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వైలెన్సు టీమ్ ను పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ వెంకట రమణ, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, నోడల్ అధికారులు – జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్ వర ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు సాయి కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఏ రాజశేఖర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి సి మల్లిఖార్జున రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.డి గాయాజుద్దీన్, మునిసిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన, బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి



అచ్చుతాపురం మార్చి 22 మేజర్ న్యూస్..అచ్చుతాపురం మండలం నునపర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ మరియు బిజెపి పార్టీల ఉమ్మడి కూటమిని గెలిపించాలని, చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా కావలసిన అవసరం ఎంతో ఉందని, ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని పారదోలి, సంక్షేమం మరియు అభివృద్ధి ప్రదాత అయిన చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా ఉంటే అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకు వెళ్తుందని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో చంద్రబాబునాయుడు ముందు చూపుతో ఉన్నారని, బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ఉమ్మడి కూటమి ప్రభుత్వంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పి టి సి నీరుకొండ నర్సింగరావు,గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి శ్రీను, రెడ్డి అప్పారావు, కన్నూరి లక్ష్మణ బాబు,వార్డు మెంబర్ కూండ్రపు అప్పారావు,వార్డు మెంబర్ కూండ్రపు స్రవంతి, తెలుగుదేశం పార్టీ అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కెకె రాజు

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ :జీవీఎంసీ 53 వ వార్డు పరిధి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో వైసీపీ విశాఖ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు పాల్గొన్నారు. ఈమేరకు జాకీర్ హుస్సేన్ నగర్ పార్క్ వద్ద శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో ముస్లిం లకు వివిధ రకాల ఆహార పదార్థాలను వారి చేతుల మీదుగా అందజేశారు. రంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా కెకె రాజు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ సభ్యులు రెహమాన్, ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు శ్రీ చొక్కాకుల వెంకట్రావు గారు, బాజాల శ్రీనివాస్ రావు, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, కె.వి బాబా, షేక్ బాబ్జి, ఆన్సరవాలి, బాబా , ఇతర ముస్లిం పెద్దలు, సమీప మస్జీద్ ల నుండి పెద్ద సంఖ్యలో ముస్లిం లు పాల్గొన్నారు.

# మూడవరోజు కసింకోటలో కొనసాగిన ప్రచారాల జోరు

**పూసర్ల వీధిలో ఇంటింటికీ భరత్ కుమార్ సతీమణి నివేదిత**

**ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి**



అనకాపల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా కసింకోట గ్రామం పూసర్ల వీధిలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సతీమణి మలసాల నివేదిత గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, అనకాపల్లిలో భరత్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమాల పంట అనిప్రతి కుటుంబం వైఎస్సార్సీపీ వెంటనే నిలుస్తుంది



అన్నారు. అవ్వతాతల ఆశీస్సులు,అక్కచెల్లెమ్మల మంగళహారతులు, జై జగన్ అంటూ యువత నినాదాలతో అంబరాన్ని అంటిన అభిమానం మధ్య అడుగులు ముందుకు వేస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమన్ని విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ సతీమణి మలసాల అనురాధ, గ్రామ సర్పంచ్ మంత్రి రజిని, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, ఎంపిటిసి ఎల్లపు నూకరత్నం, వార్డ్ నెంబరు కోమిశెట్టి లక్ష్మి, ఎంపిటిసి నాలుగు చెవిటి చంద్రమ్మ, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగ విద్యార్థుల ఉచిత ఉపకరణాలు.

**గుర్తింపు నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహణ.**

**పది మండలాల నుండి 107 మంది దివ్యాంగ విద్యార్థులు హాజరు.**




అనకాపల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: అనకాపల్లి జీ.వీ.ఎం.సీ వుడ్ పేట ప్రైమరీ పాఠశాల ఆవరణలో దివ్యాంగ విద్యార్థులకు అలిమ్కో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో చదువుతున్న 0 నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణములు ( వీల్ చైర్లు, సీపీ చైర్లు, ట్రై సైకిల్స్, క్రచెస్, వాకర్స్ , రోలేటర్స్, బ్రెయిలీ కిట్స్, వినికిడి యంత్రాలు) ఇవ్వటానికి గుర్తింపు నిర్ధారణ వైద్య శిబిరమును శుక్రవారం నిర్వహించారు. ఈ గుర్తింపు నిర్ధారణ వైద్య శిబిరాన్ని జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బి.శకుంతల, అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు ప్రారంభించారు. ఉపకరణాలు పొందడం కొరకు సుమారుగా పది మండలాల నుండి 107 మంది దివ్యాంగ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఆసుపత్రి నుంచి కంటి, చెవి ముక్కు గొంతు, ఆర్థోపెడిక్ డాక్టర్లు వై గంగాధర్, ఆర్థోపెడిషియన్, డాక్టర్ ఫరుద్దీన్ ఈఎన్టి స్పెషలిస్ట్, డాక్టర్ దివ్య ప్రియ ఆప్తమాలజిస్ట్ హాజరయ్యి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను సిఫారసు చేశారు. చికిత్స నిమిత్తం అవసరమగు సూచనలను డాక్టర్లు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమానికి వుడ్ పేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, అనకాపల్లి మండల ప్రత్యేక ఉపాధ్యాయులు బి.వి. వరప్రసాద్, రమాదేవి, యేసు రత్నం, పది మండలాల ప్రత్యేక ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కలల రాజధాని పేరుతో డ్రగ్స్ కి అడ్డాగా మార్చేశారు

## - లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ.



అనకాపల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలో విశాఖపట్నం తనకి కలల రాజధానని చెపుతున్న ప్రతి సారి విశాఖపట్నంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ దొరుకుతున్నాయని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఎద్దేవా చేశారు. శుక్రవారం అనకాపల్లిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురువారం బ్రెజిల్ నుండి విశాఖపట్నం పోర్టుకి ఓ ప్రైవేటు ఆక్వా ఎక్సపోర్టు కి తరలించిన డ్రైడ్ ఈస్ట్ కంటెయినర్లో సుమారు 25 వేల కిలోల మాదక ద్రవ్యాలను సీబీఐ ఇంటర్ పోల్ సమాచారం మేరకు డ్రగ్స్ పట్టుకోవడం సంచలనంగా ఉందని, ఈ వార్త తెలిసి దేశమంతా ఉలిక్కిపడిందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఉత్తరాంధ్రలో అంతులేని గంజాయి అమ్మకాలు, మద్యం అమ్మకాలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. దొరికిన కంటెయినర్లో ఒక్కో బ్యాగ్ లో 25 కేజీల చొప్పున 1000 బ్యాగులు అంటే 25 వేల కేజీల మాదకద్రవ్యాల ఖరీదు సుమారు లక్ష కోట్లు రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారని, యువత మద్యంతో పాటుగా గంజాయికి బానిసలుగా మారిపోయి అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి వాస్తవాలు ప్రజల ముందుకు పంపాలని, రెండేళ్ళ క్రితం విజయవాడ చిరునామాతో ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిన వేల కోట్ల విలువైన హెరాయిన్ గుజరాత్ లోని ముంద్ర పోర్టు లో దొరకడం సంచలనమైతే తాజాగా విశాఖపట్నం పోర్టు లో ఇంతటి భారీ మొత్తంలో దొరకడం పెను సంచలనమని భీశెట్టి అన్నారు. కేంద్ర నిఘా వర్గాలు చెప్పేవరుకూ రాష్ట్ర నిఘా వర్గాలు ఏమి చేస్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కొలసాని రమణ, రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గణితం పరీక్షకు 97.8% విద్యార్థులు హాజరు

### డీఈఓ వెంకట లక్ష్మమ్మ.



అనకాపల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా శుక్రవారం గణితం సబ్జెక్ట్ పరీక్ష నిర్వహించబడిందని జిల్లా విద్యాశాఖాదికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు. జిల్లాలో పరీక్షలను 108 పరిక్షా కేంద్రాలలో నిర్వహించగా రెగ్యులర్గా 21258 మందికి గాను 21142 మంది హాజరైయారని, 116 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. ప్రయివేటుగా 1312 మందికి గాను 942 మంది హాజరైయ్యారని, 370 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. మొత్తం 22570 మంది కి గాను 22084 మంది హాజరైయ్యారని 486 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. 97.8% విద్యార్థులు హాజరైయ్యారని, జిల్లా విద్యాశాఖాధికారి 7 పరిక్షాకేంద్రాలను, 8 స్క్వాడ్ బృందాలు 46 పరిక్షా కేంద్రాలను తనిఖీ చేసారని అన్నారు. పరీక్షలు, పరీక్షా కేంద్రాల్లో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ప్రశాంత వాతావరణములో జరిగినట్లు జిల్లా విద్యాశాఖాదికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ తెలియజేసారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అనకాపల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన యువకుడు ముప్పిడి ఉమా మహేశ్వరారావు( 23) గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఉమా మహేశ్వరరావు ఫోటో గ్రాఫర్ గా పని చేస్తూ తన అమ్మమ్మ గ్రామ మైన తిమ్మరాజు పేటలో నివాసం ఉంటున్నాడు. గురువారం సాయంత్రం తన అక్కతో మాట్లాడి అనకాపల్లి వెళ్లి వస్తాను అంటూ ఇంటి నుంచి బయలు దేరాడు. అనకాపల్లి టూ అచ్యుతాపురం రోడ్డు అధ్వానంగా ఉండడంతో తోతాడ జంక్షన్ నుంచి తిమ్మరాజు పేటకు సుజికి బైక్ పై బయలు దేరాడు. రాత్రి ఒంటి గంట సమయంలో జాతీయ రహదారిలో గల ఎస్ ఆర్ బంక్ వద్ద డివైడర్ ను ఢీ కొని మృతి చెందినట్లు పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరావు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.

అనకాపల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన యువకుడు ముప్పిడి ఉమా మహేశ్వరారావు( 23) గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఉమా మహేశ్వరరావు ఫోటో గ్రాఫర్ గా పని చేస్తూ తన అమ్మమ్మ గ్రామ మైన తిమ్మరాజు పేటలో నివాసం ఉంటున్నాడు. గురువారం సాయంత్రం తన అక్కతో మాట్లాడి అనకాపల్లి వెళ్లి వస్తాను అంటూ ఇంటి నుంచి బయలు దేరాడు. అనకాపల్లి టూ అచ్యుతాపురం రోడ్డు అధ్వానంగా ఉండడంతో తోతాడ జంక్షన్ నుంచి తిమ్మరాజు పేటకు సుజికి బైక్ పై బయలు దేరాడు. రాత్రి ఒంటి గంట సమయంలో జాతీయ రహదారిలో గల ఎస్ ఆర్ బంక్ వద్ద డివైడర్ ను ఢీ కొని మృతి చెందినట్లు పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరావు తెలిపారు.

## వైసీపీ పార్టీనీ గెలిపించాలంటూ ప్రచారం



ఆనందపురం మార్చి 22 మేజర్ న్యూస్:భీమిలి నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి పార్టీ గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ, శాసనసభ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆనందపురం మండలం లో శుక్రవారం ప్రచారం చేపట్టారుమండలంలోని వెల్లంకి, వేములవలస, ఆనందపురం గంభీరం గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై గ్రామ వీదుల్లో పర్యటించి రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలనీ ప్రచారం చేపట్టారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు 93 శాతం హామీలను అమలు పరచామని2024 ఎన్నికల్లో మరల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసిపార్లమెంట్ అభ్యర్థి శాసనసభ అభ్యర్ది అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు , శారద ప్రియాంక కోరాడ వెంకట్రావు, కోరాడ వెంకటరావు, బంక సత్యంకోరాడ రాంబాబు, కాకర వెంకటరమణ ఉప్పాడ లక్ష్మణరావు, చందలక్ష్మి చందక లక్ష్మి సూరిబాబు మీసాల పైడిరాజు, షినగం రామారావు,బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ,పాండ్రంకి శ్రీను, పినిశెట్టి సింహాచలం నాయుడు, కోరాడ ముసలి నాయుడు, లంక రాంబాబు,ఇల్లాపువెంకట జగన్తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఎస్ ఆర్ ఐ టి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

## నేషనల్ వాటర్స్ డే





ఆనందపురం మార్చ్ 22 మేజర్ న్యూస్, సందర్భంగా సెమినార్ నిర్వహించారు దీనిలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నీటి ప్రాముఖ్యత మరియు పొదుపు గు రించి మాట్లాడారు మరియు ప్రస్తుతం దేశం లో వున్న తాగునీటి సమస్యలు కొన్ని ప్రాంతాలలో ప్రజలు కనీస నీరు లేక పడుతున్న ఇబ్బందులను వివరించి నీటి పరిరక్షణ మొదలగు అంశాలపై మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం, %ణతీ. ా%. శంభు ప్రసాద్ ప్రిన్సిపల్, %ణతీ. జీ%. రాజ మురుగదాస్ డైరెక్టర్ హరగోపాల్ , ఎన్ ఎస్ ఎస్ పీ.ఓ మరియు ముఖ్య అతిథి షణ్ముకేష్,సివిల్ విభాగాధిపతి ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినులకు మార్గనిర్దేశం చేసేను

## గంటల వ్యవధిలో నిందితులు అరెస్ట్ లివన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.వెంకటరావు

విజయనగరం క్రైమ్, మార్చి 22 (మేజర్ న్యూస్): నగరంలో తోటపాలెం ఎయిమ్స్ స్కూల్ సమీపంలో పశువులను కాస్తున్న వృద్ధురాలి మెడలో చైను దొంగిలించిన ఇద్దరు నిందితులను 24 గంటల వ్యవధిలో ఇద్దరు నిందితులను వన్టౌన్ సిఐ బి. వెంకటరావు తెలిపారు. నిందితుల నుంచి దొంగిలించిన బంగారు చైను, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ వెంకట్రావు శుక్రవారం వెల్లడించారు.విజయనగరం తోటపాలేం కు చెందిన బంక గురుమూర్తమ్మ అనే వృద్ధురాలు ఎయిమ్స్ స్కూల్ వెనుక భాగంలో పశువులను మేపుతుండగా అక్కడకు వచ్చిన ఒక అపరిచిత వ్యక్తి ఆ మహిళ యోగ క్షేమాలు అడుగుతున్నట్లుగా మాట్లాడి, చుట్టు ప్రక్కల ఎవ్వరూ లేరని నిర్ధారించుకున్న తరువాత వృద్ధురాలి మెడలో చైను లాక్కొని, కొద్ది దూరంలో ఉన్న మరొక వ్యక్తి మోటారు వాహనంపై పరారయ్యారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వన్ టౌన్ క్రైమ్ ఎస్ఐ జే.తారకేశ్వరరావు, క్రైమ్ బృందం నేర స్థలాన్ని సందర్శించి, కొన్ని ఆధారాలు సేకరించి, చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. పూసపాటి రేగ చాకలివీధికి చెందిన మామిడి సత్య కుమార్, గురాన భార్గవ్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి బంగారు చైను, నిందితులు వినియోగించిన రెండు మొబైల్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫిబ్రవరి నెలలో వెంకటేశ్వర స్వామి కోవెల సమీపంలో నిందితులు ఇదే తరహా నేరానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో అంగీకరించారు.

# జిల్లాలో ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరగాలి

## -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, మార్చి22, మేజర్ న్యూస్ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నియమావళి శతశాతం అమలు పరచాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణస్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఎక్కడా ఉల్లంఘనలకు అవకాశమీయరాదన్నారు. అనుక్షణం అప్రమత్తంగా వుండాలన్నారు. 9 చెక్ పోస్టుల వద్ద తనిఖీలు క్షుణ్ణంగా నిర్వహిచాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ టీమ్ లు, వీడియో వీవింగ్ మొదలైన వారు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. నియమావళి పరిశీలన, అమలు అధికారులు నిశితంగా గమనిస్తూ వుండాలన్నారు. ఉల్లంఘనలు, డబ్బు-మద్యం, మాదక ద్రవ్యాల రవాణాలపై ఉన్నతాధికారులకు ఎటువంటి ఫిర్యాదు రాకముందుగానే చర్యలు చేపట్టాలన్నారు. తమ శాఖల పనులను చేస్తూ ఎన్నికల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అ ం త ̆ క ̆ ం ముందు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు గూర్చి అన్నిజిల్లాల ఎన్నికల అధికారులతో సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస వసతుల కల్పన, అనుమతుల జారీని వేగవంతం చేయడం, సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, ఎలక్ట్రానిక్ సీజన్ మేనేజ్మెంట్ సిష్టం పటిష్టంగా అమలుపరచడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో అనకాపల్లి నుండి కలెక్టరు రవిపట్టన్ శెట్టితోపాటు జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, డి.ఆర్.ఓ. బి.దయానిధి, ఆర్డీవోలు ఎ.చిన్నికృష్ణ, హెచ్.వి.జయరామ్, డిఎంఅండ్ హెచ్ వో డాక్టర్ ఎ.హేమంత్, గ్రామ వార్డు ప్రత్యేకాధికారి మంజులవాణి, ఆడిట్ అధికారి గోవిందరాజులు, ఆర్టీవో ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు

17 సూర్య

# విజయనగరం

## ప్రజలకు త్రాగు నీటి కి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన సిబ్బందిపై ఉంది

### మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, మార్చి 22, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రజలు కు త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు పైపులైన్ ఫిట్టర్ లతో భోజరాజపురం ప్రధాన నీటి సరఫరా కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీమతి రామలక్ష్మిసందర్శించారు. అలాగే వేగవతి నదిలో ఉన్న మూడు ఇన్ ఫిల్టరేషన్ బావులను సందర్శించి అందులో ఉన్న మోటార్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్యాలరీ వెల్ ను మరియు బోర్లను పరిశీలించి బోర్డర్లో ఉన్న మోటర్లకు ఏమైనా మరమ్మతులు ఉన్నాయో గుర్తించి వాటికి మనం మత్తులు చేయించి రిజర్వ్‌లో ఉంచుకోవాలని ఆదేశించారు. 100 హెచ్ పి, 30 హెచ్ పి మోటార్లను మరియు ఎలక్ట్రిక్ లైన్లను పరిశీలించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా మర మ్మతులు చేయించుకోవాలని ఆదేశించారు. క్లోరినేషన్ నిల్వలను పరిశీలిం చారు. పట్టణంలో ఉన్న వివిధ ప్రాంతాల్లో లీకులను గుర్తించి వాటిని వెంటనే అరికట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల పట్ల మరియు మోటార్ల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు సరిపడినంతగా ఉన్నందున రానున్న రెండు నెలల్లో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం ఏర్పడకుండా చూడాలని ఆదేశించారు.

## ఆత్మీయ సమావేశంలో సత్యనియాసమైన ఫ్లెక్సీ




**పూసపాటిరేగ, మార్చి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని చల్లవాన తోట గ్రామంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు స్వగృహం వద్ద జనసేన తెదేపా భాజపా ఉమ్మడి ఆత్మీయ సమావేశం శు క్రవారం నిర్వహించగా తెదేపా నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ వివాదాస్ప దంగా మారింది. ఫ్లెక్సీలో ఉమ్మడి అభ్యర్థిని లోకం మాధవి సంబంధించిన ఫోటోను ప్రధానంగా వేయాల్సి ఉన్నప్పటికీ చిన్నదిగా వేయడంతో పాటు, నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ బంగార్రాజు ఫోటో కూడా చిన్నదిగా వేయడం చర్చనీ అంశమైంది. పోటీలో లేని మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు ఫోటోలు పెద్దగా చూపెట్టి రాష్ట్ర తెదేపా కార్యదర్శి తమ్మి నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్రావు, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చిన్న నాయుడు ఫోటోలు పెద్దవిగా వేసి పోటీ చేస్తున్న లోకం మాధవి ఫోటోను చిన్నదిగా చూపడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. దీనిపై జనసేన, తెదేపా, నాయకులు కార్యకర్తలు గుసగుసలాడుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై సభ్యులుకు అవగాహన

### మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, మార్చి 22, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు కమిషనర్ చాంబర్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ టీం సభ్యులతో శుక్రవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. అనంతరం పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయాల సిబ్బందితో అర్బన్ లెవెల్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఏర్పాటు చేసి పురపాలక సంఘ పరిధిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సభ్యులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రచారం మరియు ర్యాలీలో పొందవలసిన అనుమతులు మరియు పాటించవలసిన నియమాల గురించి సిబ్బందికి తెలియజేశారు. పురపాలక సంఘ పరిధిలో ఏర్పాటు చేసిన బ్యానర్లు మరియు ఫ్లెక్సీలను తొలగించాలని, ఇంటింటి ప్రచారంలో భాగంగా అంటించిన స్టిక్కర్లను సైతం తొలగించాలని, ఇంటి యజమాని అనుమతి లేకుండా ఏ ఇంటి పైన ఎటువంటి జండాలను గాని వాల్ రైటింగ్స్ గాని చేయకుండా చూడాలని, ఒకవేళ ఇంటి యజమాని అనుమతి ఉన్నప్పటికీ ఇంటి పైన మూడు జండాలకు మించి పెట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు. మైక్ మరియు సౌండ్ సిస్టం ఏర్పాటు చేసినట్లయితే వాటికి సరిపడా అనుమతులు ఉన్నవి లేనివి తనిఖీ చేయాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, వార్డుల్లో ప్రచారాలు జరిగేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలియజేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలులో ప్రతి ఒక్కరూ బాధ్యత గుర్తెరిగి విధులు నిర్వహించాలని, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.రవికుమార్, ఈవోపీఆర్డీ అల్లు భాస్కరరావు,బొబ్బిలి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ మరియు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి బేబినాయన అత్యధిక మెజారిటీతో గెలుపించాలి

### జనసేన నాయకులు గార్డ్



**బొబ్బిలి, మార్చి 22, మేజర్‌న్యూస్:** బొబ్బిలి జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో బొబ్బిలి ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి పత్రికా సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అంతా సమిష్టిగా పనిచేసి ఉమ్మడి అభ్యర్థి అయిన శ్రీ బేబీ నాయనని అత్యధిక మెజారిటీతో గెలిపించ వలసిందిగా పిలుపునిచ్చారు. బొబ్బిలి జనసేన పార్టీలో విభేదాలు ఉన్నాయన్న వదంతులను కొట్టిపారేశారు. స్వలాభం కోసం జనసైనికులను వాడుకుంటూ డేటా కలెక్షన్ చేస్తూ పక్క పార్టీలకు అమ్ముకోవాలని చూస్తున్నా కొందరు వ్యక్తులను ప్రజలు, జనసైనికులు నమ్మవద్దని వారించారు. బొబ్బిలిలో శ్రీ వేణుగోపాల స్వామి కోవెల సెంటర్ వద్ద ఉన్న పార్టీ ఆఫీస్ మాత్రమే జనసైని కులకు ప్రామాణికమని అందరూ కలిసికట్టుగా ఇక్కడి నుంచే పని చేసి పార్టీ ని ముందుకు నడిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్వ తీపురం ఇన్చా ర్జ్ ఆధాడ మోహన్ మాట్లాడుతూ పార్టీని వినియో గించు కొని జనసైనికులను ప్రలోభ పెడుతూ వాడుకుంటున్న వారిని నమ్మవద్దని పార్టీలో అఫీషియల్ గా ఉన్న వ్యక్తులను మాత్రమే జనసైనికులు సంప్రదించాలని, గ్రూపులు కట్టకుండా అందరూ కూడా జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొబ్బిలి జనసేన నాయకులు పెద్దింటి మనోజ్ కుమార్, మొకర సాయి శంకర్, బంటుపల్లి శంకర్రావు, బంటుపల్లి దివ్య, దాకారపు చంద్రమౌళి, చిక్కాల సందీప్, పైల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు న్యాయం చేయాలి

### జిఎంకు వినతిపత్రం అందజేస్తున్న హామాలీలు



**బొబ్బిలి, మార్చి 22, మేజర్‌న్యూస్:** బొబ్బిలి రైల్వే స్టేషన్ వద్ద వేగన్ లోడింగ్, అన్ లోడింగ్ గుడ్స్ షెడ్ కేంద్రాన్ని కొనసాగించాలని బొబ్బిలి హామాలీలు కోరారు. ఈ మేరకు ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ కు భువనేశ్వర్ వెళ్లి హామీలలు మెమొరాండాన్ని సమర్పించడం జరిగింది. గత 40 సంవత్సరాల నుండి బొబ్బిలి కేంద్రంగా గూడ్స్ షెడ్ రైల్వే వేగన్ లోడింగ్, అన్లోడింగ్ సెంటర్ కొనసాగుతున్నదని ఈ పనుల పైన ఆధారపడి సుమారు 500 మంది హమాలీలు 200 మంది మోటర్ కార్మికులు బ్రతుకుతున్నారని తెలియజేశారు. టిట్లాగర్-విజయనగరం మధ్య మూడవ లైన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో బొబ్బిలి గూడ్స్ షెడ్ పాయింట్ ను రద్దు చేయాలని చూస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని కోరారు. అదేవిధంగా బొబ్బిలి నుండి సాలూరు వెళ్లే మార్గం వైపు గూడ్స్ షెడ్ వేగన్ లోడింగ్, అన్లోడింగ్ పాయింట్ కు అనుకూలంగా రైల్వే స్థలం ఉందని అందువలన నిత్యవసర వస్తువుల రవాణాకు బొబ్బిలి సెంటర్ గ ఉంటుందని, బొబ్బిలి, బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ మరియు ఎఫ్ సిఐ గోడౌన్స్ కు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టియు (న్యూ) ఆల్ ఇండియా కమిటీ సభ్యులు గణేష్ పండా, ఒరిస్సా చాసిములియా ఆదివాసి సంఘం రాష్ట్ర నేత శ్రీకాంత్ మహంతి బొబ్బిలి పట్టణ కళాశీ సంఘం కార్యదర్శి దంతులూరి వర్మ, ఉపాధ్యక్షులు పిరిడి అప్పారావు, సహాయ కార్యదర్శి ఎర్రబాల అప్పారావు, కోశాధికారి పైలా రామకృష్ణ తదితరులు భువనేశ్వర్ ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసారు.పట్టణ కళాసి సంఘం (బొబ్బిలి) కార్యదర్శి డి. వర్మ తదితరులు ఉన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు అందరూ సహకరించాలి

**- మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం**
**- డిఎంహెచ్ఓ డా. బి. మీనాక్షి**
**- టి.బి.కంట్రోల్ అధికారి డా. ఎం. ప్రసాద రావు**



**శ్రీకాకుళం, మార్చి 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు అందరూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. మీనాక్షి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవంపై జిల్లా టి.బి.కంట్రోల్ అధికారి మరియు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం. ప్రసాద రావు. కలిసి మాట్లాడుతూ మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవమని, ప్రపంచ వ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకరమైన వ్యాధులలో క్షయ వ్యాధి ఒకటని అన్నారు. క్షయ వ్యాధి పట్ల సమాజాన్ని పూర్తిస్థాయిలో మరింత చైతన్యవంతం చేయుటకు ప్రభుత్వ సంస్థలతో పాటు పేరొందిన స్వచ్ఛంద సంస్థలు నడుం బిగించినట్లు వివరించారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని మైక్రో బ్యాక్టీరియా ట్యూబర్ క్లోసిస్ అనే సూక్ష్మజీవి ద్వారా ఇది సంక్రమిస్తుందని చెప్పారు. రెండు వారాలకు మించి దగ్గు, ఇతర లక్షణములు, ఆయాసం, బరువు తగ్గుట, కఫంలో రక్తం పడుట, ఛాతి నొప్పి, సాయంకాలం జ్వరం, రాత్రి నిద్రలో చెమట పట్టుట మొదలైనవి క్షయ రోగి లక్షణములు అని తెలిపారు. గతేడాదిలో 3540 కేసులు జిల్లాలో వచ్చాయని, వాటిని పూర్తిగా తగ్గించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో మొండి కేసులు 59 వరకు ఉన్నాయని, వారు ఇంటివద్దనే ఉండి ఆరు మాసాల చికిత్సను తీసుకోవడం ద్వారా పూర్తిగా నయంచేయవచ్చున్నారు. జిల్లాలో క్షయ వ్యాధి పీడుతుల కోసం సమర్ధవంతమైన చికిత్స అందించుటకు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి 2.5 లక్షలు జనాభాకు 1 టి.బి. యూనిట్, ఏజెన్సీ ప్రాంతములలో 1.5 లక్షల జనాభాకు 1 టి.బి యూనిట్, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి లక్ష జనాభాకు ఒక కఫం (కళ్లె) పరీక్షా కేంద్రం (డి.యమ్.సి- డిసిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ సెంటర్) ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో 0.5 లక్షకు ఒక డి.యమ్.సి అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో 09 టి.బి.యూనిట్లు, 93 కఫము పరీక్షా కేంద్రాలు (డి.యమ్.సి) లు ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతోందని వివరించారు. 2018 నవంబరులో ఆర్.టి.పి.సి.ఆర్ 33 మెషిన్లను జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, ఈ మిషన్ ద్వారా డ్రగ్ రెసిస్టెంట్ టిబిని 2 గం.లలో నిర్ధారించవచ్చుని స్పష్టం చేశారు. ఈ మిషన్ల ద్వారా ఖచ్చితత్వంతో కూడిన పరీక్ష ఫలితాలను త్వరితగతిన పొందవచ్చునని తెలిపారు. ఈ పరీక్ష ఉచితంగా చేయబడునని, ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో గుర్తించిన క్షయవ్యాధిగ్రస్తులను కూడా జిల్లా క్షయ నివారణ కార్యాలయం సిబ్బంది వెళ్ళి వారి యొక్క వివరములు తెలుసుకొని కేసుని నమోదు చేయటం జరుగుతున్నదని, గుర్తించిన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగు తుందని అన్నారు. టి.బి. హెచ్.ఐ.వి ప్రతి ఒక్క అనుమానిత క్షయ తప్పనిసరిగా హెచ్.ఐ.వి. పరీక్ష చేయించుకోవాలని, అదే విధముగా హెచ్.ఐ.వి. కఫం పరీక్షలు చేయించు కోవాలన్నారు. యస్.టి.ఇ.పి., ఎ.పి. శాక్స్ సమన్వయంతో పరీక్షలు నిర్వహించుట జరుగుచున్నదని చెప్పారు. హెచ్.ఐ.వి. ఎయిడ్స్ సోకిన రోగికి టి.వి. వ్యాధి సోకడానికి అధికమైన అవకాశాలు ఉండడమే గాక హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగులు ఎక్కువగా క్షయ వ్యాధితో మరణిస్తున్నారని, కావున హెచ్.ఐ.వి. పరీక్షలు ప్రతి ఐ.సి.టి.సి. నందు ఉచితముగా చేసుకోవాలని ఆమె కోరారు. షుగరు, కేన్సర్ పేషెంట్లు, స్టెరాయిడ్ వాడే పేషెంట్లు, అల్కాహోలిక్ సేవించే వారికి టి.బి. తొందరగా వస్తుందని తెలిపారు. ప్రస్తుతం హెచ్.ఐ.వి. పెషెంట్స్ అందరికీ సి.బి. నాట్ ద్వారా పరీక్ష చేయడం జరుగుతుందని చెప్పారు. 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా పారద్రోలడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ టిబి నివారణకు కృషి చేయాలన్నారు.

# ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేక ఖాతా తెరవాలి

**జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్**



**శ్రీకాకుళం, మార్చి 22, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతాలను తెరవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు సంబంధించి జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో జిల్లాలోని 27 ప్రధాన బ్యాంకుల సీనియర్ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి ఆయన మాట్లాడారు. అభ్యర్థులు తమ పేరున లేదా వారి ఏజెంట్ తో పాటు జాయింట్ ఖాతాలను కూడా తెరవవచ్చని, అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి ఒక రోజు ముందు కూడా ఖాతా తెరవవచ్చని స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతాలు ఏదైనా బ్యాంకు (సహకార బ్యాంకులతో సహా) లేదా పోస్టాఫీసులో కూడా తెరవవచ్చని, అన్ని బ్యాంకులు ప్రత్యేక కౌంటర్‌ను తెరిచి, ప్రాధాన్యతా ప్రాతిపదికన ఖాతాలో డిపాజిట్, ఉపసంహరణలకు వీరికి అనుమతించాలని, అలాగే బ్యాంకుల నుంచి పెద్ద ఎత్తున జరిగే నగదు ఉపసంహరణ లావాదేవీ లపై పూర్తిగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని బ్యాంకులను ఆదేశించారు. జిల్లాలోని 288 వివిధ బ్యాంకుల శాఖలు ప్రతిరోజూ తమకు సూచించిన ఐదు నివేదికలను నిర్దేశిత సమయంలోగా ఈమెయిల్ ద్వారా చేరవేయాలని స్పష్టం చేశారు. ఏదైనా అనుమానాస్పద లావాదేవీలు జరిగితే బ్యాంకులు జిల్లా ఎన్నికల అధికారికి (డీఈవో) సమాచారం ఇవ్వాలని, రూ.10 లక్షల కంటే ఎక్కువ విత్‌డ్రా అయితే అన్ని బ్యాంకులు డీఈవోకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, తదుపరి అవసరమైన చర్యల కోసం తాము ఆదాయపు పన్ను శాఖకు సమాచారాన్ని పంపిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో, నగదు రవాణా కోసం ఈఎస్ఎంఎస్ పోర్టల్ నుండి బ్యాంకుల ద్వారా క్యూఆర్ కోడ్ రసీదులు తీసుకుని దానిని నగదు రవాణా చేసే వాహనంతో పాటు వచ్చే అధికారికి అందజేయాలని చెప్పారు. ప్రయాణ సమయంలో, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ లేదా పోలీసు బృందం తనిఖీ కోసం ఆపినప్పుడు క్యూఆర్ కోడ్ రసీదు చూపాలని, తనిఖీ చేస్తున్న సమయంలో రవాణా చేస్తున్న నగదు వివరాలు, క్యూఆర్ రసీదుతో సరిపోలకపోతే నగదు స్వాధీనం చేసుకుంటారని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎం.సూర్య కిరణ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఎంవి. తిలక్, డిసిసిబి సీఈవో వరప్రసాద్, గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆర్ఎం రాఘవేంద్ర, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

# కూటమి మూడో జాబితా.. కుదేలైన మూడు కుటుంబాలు..

**- కిమిడి, కలమట, గుండ కుటుంబాలకు టిడిపి ఝలక్**
**- శ్రీకాకుళం జిల్లా రాజకీయ ముఖచిత్రంలో అనూహ్య మార్పులు**





**శ్రీకాకుళం, మార్చి 22, మేజర్‌న్యూస్:** శుక్రవారం విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ మూడవ జాబితా శ్రీకాకుళం జిల్లా రాజకీయాలకు చిత్రంలో అనూహ మార్పులకు వేదిక అయింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అప్రతిహతముగా చక్రం తిప్పిన కిమిడి కళా వెంకట్రావు సోదరులు, గుండ అప్పల సూర్యనారాయణ లక్ష్మీ దంపతులు, కలమట మోహన్రావు వెంకటరమణ తండ్రి కొడుకులకు టిడిపి అధినేత ఊహించని షాకిస్తే జిల్లాలో కింజరాపు బాబాయ్ అబ్బాయిల హవా దేదీప్యమానంగా వెలగడమే గాక కింజరాపు కింగ్ లో కింగ్ మేకర్లుగా తిరుగులేని ఆధిపత్యం కొనసాగిస్తున్నారని నేటి జాబితాతో రుజువయింది. తెలుగుదేశం ప్రకటించిన మూడువ జాబితాతో కంగుతున్న మూడు కుటుంబాలు ఈ ఎన్నికల తరువాత రాజకీయ మనుగడ పెను ప్రమాదంలో పడిందని చెప్పడంలోఅతిశయోక్తి లేదు. జిల్లాలో మరో పేరు ఎన్నిక కన్నా గౌతు కుటుంబానికి తీవ్రతర్జనభర్జనుల తర్వాత టికెట్ లభించింది. ఈ పరిణామం గౌతు కుటుంబానికి కొంత ఊరట నిచ్చే గొప్ప విషయమే, అయితే స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలుగా, మాజీ మంత్రి గౌడ్ శ్యాంసుందర్ శివాజీ తనయగా తిరగబడ్డ తెలుగు బిడ్డ గర్జించిన పులిబిడ్డగా, పేరు ప్రఖ్యాతులు ఉన్న గౌతు శిరీష కు అంతిమముగా టిక్కెట్ లభించడం వెనుక కింజరాపు బాబాయ్ అబ్బాయిల సహకారము కలిసి వచ్చిందని పరిశీలకుల భావన. పాతపట్నం టికెట్ దక్కించుకున్న మామిడి గోవిందరావుకు వైయస్సార్సీపీ శ్రేణులు అసమ్మతి కలిసొచ్చే అంశం కాగా, దశాబ్దాల కలమట కుటుంబం కంచుకోట చేదించి, విజయ తీరాలకు చేరడం పెను సవాలే, జనసేన బిజెపి కూటమి వల్ల తెలుగుదేశం పార్టీ తనకు నమ్మకస్తులైన విధేయులను సమర్థత గల నాయకులకు టిక్కెట్లు కేటాయించడంలో తర్జనభర్జన పడినట్లు అయింది. పార్టీ పట్ల విధేయతతో ఉన్న తమకు కాకుండా కొత్తవారికి అవకాశం కల్పించడం పట్ల సీనియర్లు గుర్రుగా ఉన్నారు. నూతన అభ్యర్థులకు సహకరిస్తారా, తమ భవితవ్యం తేల్చుకునేందుకు స్వతంత్రంగా పోటీ చేస్తారా వేచి చూడాలి. కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులుగా నిలబడినందుకు శ్రేణుల నుంచి వస్తున్న ఒత్తిడితో నేతలు తలగ్గినట్లు తెలుస్తుంది. సీనియర్లుగా తమ ఉనికిని చాటుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని నమ్మించి మోసం చేయడం పట్ల తెలుగుదేశం పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు తమ సత్తా చాటక తప్పదని నిరాశానిస్పృహల మధ్య అభ్యర్థులు పోటీ చేయాల్సిన పరిస్థితి తప్పేలా లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయము. ఎచ్చెర్ల నియోజకవర్గ మిత్రపక్షమైన బిజెపికి కేటాయిస్తున్నట్లు విశ్వసినీ సమాచారం ఎచ్చెర్ల శాసనసభ నియోజకవర్గ వైయస్సార్సీపీ అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యులు గొర్లె కిరణ్ తీవ్ర అసమతి సెగలు ఎదుర్కొంటున్న దృష్ట్యా తెలుగుదేశం పార్టీ గెలుపు నల్లేరుపై నడకే అని భావించిన కూటమి ధర్మానికి తలగ్గి ఎచ్చర్ల బిజెపికి ధారా దత్తం చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఎచ్చెర్ల నియోజకవర్గం వర్గానికి చెందిన విద్యాసంస్థల అధినేత నడికుదుటి ఈశ్వరరావు బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తారని దాదాపు ఖాయమైనట్లు ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా మండే ఎండల వాతావరణం ఒకవైపు, రాజకీయ వేడుతో రగులుతున్న జిల్లా ఒకవైపు, టిక్కెట్లు దక్కక వేడెక్కిపోయిన సీనియర్లు ఒకవైపు అనూహ్య సమీకరణాలతో వాతావరణం మరింత వేడెక్కేటట్లు రాజకీయ ముఖచిత్రం స్పష్టత చేకూరుస్తుంది. వేచి చూస్తే కాగల కార్యం మే నెలలో బోధపడుతుందని రాజకీయ వర్గాల విశ్లేషణ.

## అరసవల్లి క్యూలైన్‌లో గుండెపోటుతో

# రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి



**నరసన్నపేట, మార్చి 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం మారుతి నగర్ రెండో వీధికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉద్దండ్రావు వెంకట భాస్కరరావు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి శ్రీ సూర్యనా రాయ ణ స్వామి దర్శనార్థం క్యూలైన్‌లో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుప్ప కూలిపోయారు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు. ఉద్దండ్రావు వెంకట భాస్కరరావు పోలాకి మండలం ఈదులవలస ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. నరస న్నపేట పట్టణంలో మారుతి నగర్ రెండవవీదిలో నివాసం ఉంటున్నారు. అందరితో కలిసి మెలిసి ఆరోగ్యవంతంగా గడిపిన వెంకట భాస్కరరావు ఆకస్మికంగా మృతి చెందడం పట్ల స్థానికులు, కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి గురి అయినారు.

# ఓటమి భయంతోనే కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై కేసులు



### నేటి వరకు 12 కేసులు నమోదు-జిల్లా

విజయనగరంబ్యూరో మార్చి 22: (మేజర్ న్యూస్ ): ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారి పై కేసులను నమోదు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. జిల్లాలో శుక్రవారం వరకు 12 ఉల్లంఘన కేసులను నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఎస్.కోట నియోజక వర్గానికి చెందినవి 3 కేసులు, రాజాం నియోజకవర్గానికి చెందినవి రెండు కేసు లు, నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందినవి 2 కేసులు , చీపురుపల్లి, బొబ్బిలి నియోజకవర్గాలకు చెందినవి ఒక్కొక్కటి కాగా విజయనగరం నియోజక వర్గానికి చెందినవి 3 కేసులను పోలీస్ లు నమోదు చేసినట్లు తెలిపారు. వీటిలో అనుమతులు లేకుండా ప్రచారం చేపట్టినవి, ఓటర్ల ను ప్రలోభ పెట్టేలా వస్తు పంపిణీలు, మద్యం బాటిళ్ళు అక్రమ నిల్వలు, కొత్తగా పనులు ప్రారంభించినందుకు, గరివిడి, ఎస్.కోట మండలాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు వాలంటీర్ల పై ఉల్లంఘనలకు సంబంధించి కేసులను నమోదు చేసినట్లు తెలిపారు

### ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్

విజయనగరం బ్యూరో మార్చి 22(మేజర్ న్యూస్):రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను బీజేపీ అక్రమంగా అరెస్ట్ చేయించిందని, ఈరోజు ప్రజాస్వామ్యానికి చీకటి రోజని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.దయానంద్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్ రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి సతీష్ లు అన్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ ను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ లిక్కర్ కేసులో ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు దర్యాప్తు సంస్థలు నిరూపించలేకపోయాయని, ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఎంపీ సంజయ్ సింగ్ లను అరెస్ట్ చేసినా బీజేపీ తో తాము రాజీ పడకపోవడం వల్లనే చివరికి సీఎం కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసిందని అన్నారు. మోడీ పాలనలో అవినీతి, అక్రమాలు, అత్యాచారాలు చేసినవారు, బ్యాంకు లకు ఎగనామం పెట్టి ప్రజల సొమ్ముతో విదేశాలు పారిపోయినవారికి రక్షణగా వున్న బీజేపీ నిజాయితీగా పాలన చేస్తున్న ఆప్ నేతలను, విపక్షాలను వేధింపులకు గురి చేస్తుందని ఆవేదన చెందారు.



చండిగడ్ మేయర్ ఎన్నికలలో ఓట్ల దొంగతనం, ఎలక్టోరల్ బాండ్ల అంశంలో సుప్రీం కోర్ట్ తీర్పులతో అభాసుపాలయిన బీజేపీ వాటి నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు ఇటువంటి చర్యలు చేపడుతుందని అన్నారు. తమను ఎంతగా వేదించినా బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటామని అన్నారు. కేజ్రీవాల్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు పూసపాటి ప్రతాప్ వర్మ, అనిల్, బూరాడ శ్రీనివాస్, పి. సురేష్, తిప్పాన కోటేశ్వరరావు, నయీమ్, టీవీ, నర్సింహులు, కిలాని శ్రీనులతో పాటు కాంగ్రెస్, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారురి

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డి ఎస్ పి కృష్ణారావు



గరుగుబిల్లి ,మార్చి 22 ,మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో భాగముగా మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పాలకొండ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి వి కృష్ణారావు శుక్రవారం పరిశీలించా రు. పోలింగ్ కేంద్రాల యొక్క స్థితిగతులు ,మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం తోపాటు, భద్రతాపరమైన అంశాలు తదితర వాటిని డీఎస్పీ కృష్ణారావు క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధం గా మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావుకు తగు సూచనలు సలహాలను అందజేశారు.

## ప్రారంభమైన రామమందిర పున: ప్రతిష్ట మహోత్సవములు

గరుగుబిల్లి, మార్చి 22 , మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని పెద్ద వీధిలో శ్రీసీతారామమందిర పున:ప్రతిష్ట మహోత్సవ ములు శుక్రవారం ఘనంగా ప్రార%శీ%బమయ్యాయి. ఈమేరకు ప్రారంభంరోజైన శుక్రవా రం ఉదయం దేవతా విగ్రహ ములతో గ్రామప్రదక్షిణ, విగ్నే శ్వరపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యారాధన, అఖండ దీపారాధన, రుత్విక్ వరుణ ప్రధానము యాగశాల ప్రవేశము ద్వార పూజ, ధ్వజ పతాక ఆవిష్కరణ, మండల మండ పారాధనలు, జలాధి వాసము, అగ్నిప్రతిష్ట సర్వ దేవతా మంత్ర హవనములు , వేద మంత్ర పుష్ప స్వస్తి నీరాజనములు, తదితర పూజా కార్యక్రమంలు నిర్వహించా రు. అదే విధంగా శనివారం ప్రాత: కాల మండప అర్చన ఔపాసనాలు , కుంకుమార్చనలు, గోపూజ, మహా సౌర పూర్వక సూర్య నమస్కారములు, క్షీరాదివాస ములు, తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. 24వతేదీన ప్రాత: కాల మండపార్చన ఔపాసనలు, జయాది హెూమములు, యంత్ర స్థాపనలు, దేవత విగ్రహ స్థాపన శిఖర పూర్ణ కలశ ప్రతిష్ట, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహించను న్నారు. అదేవిధంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారా ముల శాంతి కల్యాణమును నిర్వ హించనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రతి ఆలయ ప్రతిష్టాప రంగంలో భారీ అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీసీతా రామమందిర పునః ప్రతిష్ట మహోత్సవంలు గ్రామ పురోహితులు బంకుపల్లి కృష్ణ మూర్తిశర్మ, బంకుపల్లి సూర్యనారా యణశర్మ (సూర్యం పంతులు) సంపూర్ణ పర్యవేక్షణలో అదేవిధంగా తెలుగు పండితులు, పురాణవాచ స్పతి, పు%శీ%భావసరస్వతి బంకుపల్లి లక్ష్మీనారాయణశర్మ, మహమిడి ప్రసాద్ శర్మ, బంకుపల్లి లలితా సింహాచల గురునాథశర్మ(కిరణ్), అంపోలు సంతోష్ కుమార్ శర్మ తదితరుల ఆధ్వర్యంలో పూజా కార్యక్ర మాలు జరుగుతున్నాయి. శ్రీరామ మందిర ప్రతిష్టా మహెూ త్సవములు సందర్భముగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు

## రావుపల్లిలో విజయవంతమైన ఉచిత మెగా వైద్యశిబిరం



గరుగుబిల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావుపల్లి గ్రామములోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ప్రముఖ కార్డియాల జిస్ట్ డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో పలు విభాగాలకు చెందిన నిష్ణాతులైన వైద్యులచే నిర్వహించిన ఉచిత "మెగా వైద్య శిబిరము" విజయవంత మైంది. ఈప్రాంతంలో ఎప్పటిక ప్పుడు వైద్యశిబిరాలు నిర్వహిస్తు న్నప్పటికి దాదాపు 23 మంది నిష్ణా తులైన వైద్యులచే వైద్యశిబిరం నిర్వహిం చడం ఇదే ప్రప్రదం అని చెప్పక తప్పదు. ప్రముఖ కార్డియాల జిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ తన స్వగ్రామములోని పెద్దవీదిలో శుక్రవారం నుండి ప్రారంభమైన శ్రీసీతారామ మందిర పున: ప్రతిష్ట మహెూత్సవములు ప్రాంభమైన నేపథ్యంలో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహి%శీ%చాలని ఆలోచన వచ్చిందే తడవుగా అమలు చేశారు. ఈప్రాంత ప్రజలకు వైద్యం అందించాలన్న సంకల్పంతో ఇదే మంచి సమయంగా భావించి తనకు బంధువులైన వైద్యులతో పాటు పరిచయం ఉన్న వైద్యాధి కారులతో వైద్యశిబిరం నిర్వహ%శీ% చారు. అదే విధంగా వైద్య శిబిరంలో ఉచితంగా మందులను అందజేశా రు. ఈవైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావుతో పాటు , రావుపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ కేర్ హాస్పిటల్ ప్రముఖ కార్డియా లజిస్ట్ అయిన డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్, బొబ్బిలి ఏరియా హాస్పిటల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ లు ఈవైద్య శిబిరంలో తనిఖీలు నిర్వ హించారు. అదే విధంగా ఏరియా హాస్పిటల్ పి పి యూనిట్ గైనకాల జిస్ట్ డాక్టర్ జి సంతోషికుమారి, భువనేశ్వర్

### త్రాగునీటితోపాటు మజ్జిగ ప్యాకెట్లు, పులిహెూర సరఫరా

ఎయిమ్స్ పీడి యాట్రిక్ ప్రొఫెసర్ డాక్టర్ గుల్ల కృష్ణమోహన్, ఎయి మ్స్ అసి స్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తనూజ శ్రీసాహూ, విశాఖపట్నం కేజిహెచ్ హాస్పటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె శివద యాల్, డాక్టర్ ఆర్ కిరణ్ మహేష్ లు తనిఖీలు నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి వైద్యులు డాక్టర్ పి బి పి ఆర్ నాయుడు, (నాని డాక్ట ర్ ) డాక్టర్ గొల్లు శ్రావణ కుమార్, డాక్టర్ జి స్నిగ్ధ, బొబ్బిలికి చెందిన వైద్యులు డాక్టర్ పి అఖిలాదేవి, డాక్టర్ పి జయ రామ్ , డాక్టర్ ఎం శ్రీకాంత్ , డాక్టర్ కె దిలీప్ కుమార్ లతో పాటు గరుగు బిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ కె కె సాగర్ వర్మ, డాక్టర్ సంతోష్ కుమార్,లు ఈవైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించా రు. డాక్టర్ గుల్ల జస్వం త్, డాక్టర్ గుంట్రెడ్డి హర్షవర్ధన్, డాక్టర్ గుల్ల కుసుమ, డాక్టర్ గుల్ల హరితలు, పాల్గొని తనిఖీలు నిర్వహించారు. ఈసంద ర్భంగా ప్రముఖ కార్డియా లజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ మాట్లాడుతూ తమ స్వగ్రామంలో మెగా వైద్య శిబిరమును దాదాపు 23 మంది వైద్యులచే నిర్వహించ డం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈవైద్య శిబిరమును రావుపల్లి గ్రామంతో పాటు గరుగు బిల్లి ,కొత్తూరు , కొత్తపల్లి, శివ్వాము ,తదితర గ్రామాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు రెండు వేల మందికి తనిఖీలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. అదేవిధం గా నిష్ణాతులైన వైద్యులచే నిర్వహిస్తున్న ఈఉచిత మెగా వైద్య శిబిరముకు వైద్య సహాయము నిమిత్తం వచ్చే ఆయా గ్రామాల ప్రజలు ప్రజలు ఎటువంటి అసౌకర్యంకు గురి కాకుండా ఉండేలా ఆవరణలో కుర్చీలు వేయడంతో పాటు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇతర గ్రామాల నుంచి వైద్య సహాయం నిమిత్తం వచ్చిన వారికి మజ్జిగ ప్యాకెట్లు అందజే యడంతో, పాటు పులిహెూర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈవైద్య శిబిరము విజయవంతంకు, అధిక సంఖ్యలో పరిసర గ్రామాల ప్రజలు హాజరై వైద్య సహాయం పొందేలా ప్రత్యేక కార్యాచరణ చేసిన ప్రముఖ కార్డియా లజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ తోపాటు, బొబ్బిలి ఏరియా హాస్పిటల్ సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ లను రావుపల్లి గ్రామ స్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈసందర్భంగా అభినం దించారు.

## ఆరోగ్య అవసరతల కొరకే ఆరోగ్య సురక్ష



జామి మార్చి 22(మేజర్ న్యూస్):ప్రజలకు మెరుగైన వైద్యం, ఆరోగ్య అవసరతల కొరకే, ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని జామి వైద్యాధికారి డా. ఆర్. సామ్రాజ్య లక్ష్మి అన్నారు. జామి మండలం లో వి.ఆర్.పాలెం గ్రామ సచివాలయంలో రెండవ విడత ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్ర వారం నిర్వహించితిరి. ఈ ఆరోగ్య శిబిరము లో వైద్య నిపుణులు డాక్టర్ సామ్రాజ్యలక్ష్మి, డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ ఐ.ఉదయ్ కుమార్ పాల్గొని 186 మంది రోగులకు తనిఖీలను నిర్వహించితిరి. మెరుగైన వైద్య సహాయం కొరకు ఇద్దరిని రిఫర్ చేసామని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి రోగులకు ఆరోగ్య విద్య ద్వారా తెలియ చేసితిరి. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది ఫ్లోరెన్స్, భవాని, ఎ.ఎన్.ఎమ్.లు, ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఆరోగ్య సహాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్ నుండి నివేదికలు పక్కాగా ఉండాలి

విజయనగరం బ్యూరో మార్చి 22 ః(మేజర్ న్యూస్):కంట్రోల్ రూమ్ నుండి పంపే నివేదికలను వెనువెంటనే పక్కాగా పంపాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కంట్రోల్ రూమ్ లోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. మీడియా మానటరింగ్ , సోషల్ మీడియా, 24/7 కాల్ సెంటర్, ఎంసిసి విభాగం, రిపోర్టింగ్ విభాగాలను తనిఖీ చేసి అక్కడి సిబ్బంది తో వారి విధుల పై వివరాలు అడిగారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన సంఘటనలు, ఇతర అంశాలపై ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ కంట్రోల్ రూములో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి, ఓటర్లు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందోలేదో తెలుసుకోవచ్చు. కాల్ సెంటర్ నంబర్లు 08922-797120, 08922-797124 సంప్రదించి తమ ఓటు వివరాలను తెలుసుకోవచ్చునని, జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో జె.సి కార్తీక్, సి పి ఓ బాలాజీ, జిల్లా పరిషత్ సి ఈ ఓ రాజ్ కుమార్, జి ఎస్ డబ్ల్యు ఎస్ కో ఆర్డినేటర్ నిర్మలా దేవి, ఎం సి సి నోడల్ అధికారి అరుణశ్రీ, డి పి ఆర్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో చేసిన అభివృద్ధినీ చూసి మరోసారి తనను శాసనసభ్యునిగా ఎన్నుకోవాలి కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం టౌన్, మార్చి 22, మేజర్ న్యూస్:నగరంలో చేసిన అభివృద్ధి, నీతివంతమైన పాలన చూసి మరోసారి తనను శాసనసభ్యునిగా ఎన్నుకోవాలని కోలగట్ల వీరభద్రస్వామి ప్రజలను కోరారు. ఈరోజు 5వ డివిజన్ బాబా మెట్టలోని ద్వారకా నగర్ నుండి ప్రారంభించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ద్వారకా నగర్ ప్రాంతానికి చేరుకున్న కోలగట్లకు స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో సాదరంగా ఆహ్వానించారు. పూల వర్షాన్ని కురిపించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన కోలగట్ల అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, నగరంలో తాను చేసిన అభివృద్ధి, అందుబాటులో ఉండడం, అవినీతి లేకుండా పాలన సాగించడం, కరోనా సమయంలో చేసిన సేవలను గుర్తించి మరోసారి శాసనసభ్యుడిగా తనను గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. సంక్షేమ నిధులు నేరుగా ప్రజల ఖాతాల్లోకే వేసిన వైనం దేశంలో మరెక్కడా లేదన్నారు. నియోజకవర్గ పరిధిలో 23 వేల మందికి ఇళ్ల పట్టాలిచ్చిన ఘనత తమదేనని అన్నారు. ఈ విషయంలో రూపాయి కూడా లంచానికి తావు లేకుండా అవినీతి రహితంగా అందజేసామని అన్నారు. కానీ దురదృష్టవశాత్తు ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆడిన మాటకు విలువ ఉండాలంటే ముందు మాట్లాడే మనిషికి విలువ ఉండాలని అన్నారు. అటువంటి విలువ లేని మనుషులు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు హర్షించరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమ్మ ఒడి, ఆసరా, వసతి దీవెన, విద్యా కానుకలు, చేయూత ఇలాంటి అనేక రకాల ప్రజాప్రయోజన సంక్షేమ పథకాలు అందడంతో ప్రజల ముందుకు ధైర్యంగా ఓట్లు అడగడానికి వస్తున్నామని చెప్పారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా దాచుకో దోచుకో అనే పద్ధతిలో తెలుగుదేశం నాయకులు



వ్యవహరించారని అందువల్లనే గత ఎన్నికల్లో వారికి ప్రజలు ఇంటికి సాగనంపారని చెప్పారు. తనను మరోసారి శాసనసభ్యుడిగా అవకాశాన్ని ఇస్తే సమస్యలు అనే నగరంగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. సామాన్యుడి పాలన ఏ విధంగా ఉంటుందో ఐదేళ్ల కాలంలో చేసి చూపించానని అన్నారు. ద్వారకా నగర్ ప్రాంతంలో కోటి రూపాయలతో రహదారులు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో ప్రజలు హర్షించి తనకు అఖండ స్వాగతాన్ని పలికారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్పొరేటర్లు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారికి అందుబాటులో అవసరమైన సేవలను అందిస్తున్నారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు ఆసపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారనాయుడు, స్థానిక కార్పొరేటర్ గాదం మురళి, వైసిపి నాయకులు ఈశ్వర్ కౌశిక్, బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, కేఏపీ రాజు, కోరాడ సూర్య ప్రభావతి, పొంతపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు

# పలు గ్రామాల్లో పోలీసుల కవాతు



గరుగుబిల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు శుక్రవారం పోలీసు లు కవాతు నిర్వహించారు. ఈసం దర్భంగా ఎస్సై అమ్మనరావు మాట్లాడుతూ మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించేందుకు ప్రజలు సహక రించాలని కోరారు. అదే విధంగా సమస్యాత్మక , అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగిం దన్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పలు విభాగాలకు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

## ఉద్దవోలులో ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిశీలన



గరుగుబిల్లి, మార్చి 22, మేజర్ న్యూస్: గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పగ డ్బందీగా అమలు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయ ణ అన్నారు. మండల పరిధి లోని ఉద్దవోలు గ్రామంలో శుక్ర వారం ఎఫ్ ఎస్ టి టీంతో కలిసి ఎన్నికల ప్రవర్తన నియ మావళిని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ స్థాయి అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు విష యంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండొద్దని పేర్కొన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావ రణంలో నిర్వహించేందుకు తగుచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎన్నికల ప్రవర్తనా నియమా వళి అమల్లో నిర్లక్ష్యం ఉండరాదని ఎంపీడీవో సూర్యనారా యణ స్పష్టం చేశారు. ఉద్యోగులు ఎవరు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన రాదని అన్నారు. ఎన్నికల కమీషన్ నియమాలు తుచ తప్పక పాటించాలని పేర్కొ న్నారు. ఈపరిశీలనలో ఎఫ్ ఎస్ టి అధికారులు బర్లి గౌరీ శంకర్రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి అడ్డూరి లలిత కుమారి, సచివాలయ సిబ్బంది అరసాడ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మహీంద్రా ఆల్ ఎలక్ట్రిక్ ఎక్స్ యూవీ400 ప్రో రేంజ్ విడుదల ు రూ. 15.49 లక్షల ప్రారంభ ధరతో అమ్మకాలు

## మూడు కొత్త వేరియంట్ లు పరిచయం

విశాఖపట్నం: భారతదేశపు ప్రముఖ ఎస్యూవీ తయారీదారు మహీంద్రా %ఒ% మహీంద్రా లిమిటెడ్, ఈ రోజు ఎక్స్ యూవీ 400 ప్రో రేంజ్‌ను 15.49 లక్షల నుండి ప్రారంభ ధరతో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. తాజా ప్రో శ్రేణి మూడు కొత్త వేరియంట్‌లను పరిచయం చేసింది. ఈ లాంచింగ్ ప్రోగ్రాం లో పాల్గొన్న ఆటోమేటీవ్ మ్యానుఫ్యాక్చరర్స్ సీఓఓ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, జీఎం బి. శ్రీనివాస్, నియోన్ మోటార్స్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ, మహేంద్ర ఫైనాన్స్ హెడ్ రాజ్ కుమార్, రతిరాం ఠాగూర్ ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఈసీ ప్రో (34.5 కే డబ్ల్యు హెచ్ బ్యాటరీ, 3.3 కే డబ్ల్యు ఏ సీ ఛార్జర్), ఈ ఎల్ ప్రో (34.5 కే డబ్ల్యు హెచ్‌బ్యాటరీ, 7.2 కే డబ్ల్యు ఏ సీ ఛార్జర్), ఈ ఎల్ ప్రో (39.4 కే డబ్ల్యు హెచ్ బ్యాటరీ, 7.2 కే డబ్ల్యు ఏసీ ఛార్జర్) అనే మూడు వేరియంట్లలో అందుబాటులో ఉందన్నారు. ఒక్కొక్కటి అధునాతన ఫీచర్లు మెరుగైన సౌకర్యాన్ని అందిస్తోందన్నారు.ఎక్స్ యూవీ 400 ప్రో రేంజ్ యొక్క కాక్‌పిట్ ఆధునిక కనెక్టివిటీ సౌలభ్యం కోసం రూపొందించబడిన 26.04 సెం.మీ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ మరియు 26.04 సెం.మీ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో సహా అధునాతన సాంకేతికతను కలిగి ఉందన్నారు. దీనికి జోడించడంతోపాటు, ఎడ్రానాక్స్ కనెక్ట్ చేయబడిన కార్ సిస్టమ్ 50కి పైగా కనెక్ట్ చేయబడిన లక్షణాలను అందించడం డ్రైవింగ్ భద్రత, యాజమాన్య అనుభవం మరియు మొత్తం వాహన కార్యాచరణను మరింత మెరుగుపరుస్తుందన్నారు.అదనంగా, ప్రో రేంజ్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్‌తో ఎలివేటెడ్ క్యాబిన్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.



ఆల్-ఎలక్ట్రిక్ ఎస్ యూ వీ పరిచయంతో దాని సాంకేతిక సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తుందన్నారు.వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో మరియు యాపిల్ కార్‌ప్లే ఫీచర్‌లు ఓవర్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు.ఎక్స్ యూ వీ 400 ప్రో రేంజ్ దాని కొత్త నెబ్యులా బ్లూ కలర్‌తో బోల్డ్ స్టేట్‌మెంట్‌ను చేస్తుందన్నారు.ఆధునిక %ఒ% ప్రీమియం డ్యూయల్-టోన్ ఇంటీరియర్‌లను కలిగి ఉందన్నారు. తేలికపాటి-నలుపుతో కూడిన గాలితో కూడిన లేత-బూడిద రంగు. బ్లూ బ్యాక్‌లైటింగ్‌తో పాటు కంట్రోల్ నాబ్‌లు, షిఫ్ట్ లివర్ మరియు వెంట్ బెజెల్స్‌పై శాటిన్-కాపర్ యాక్సెంట్‌లు ఎలక్ట్రిక్ పవర్‌ట్రెయిన్ హైలైట్ చేస్తాయన్నారు.. ఎక్స్ యూవీ400 ఈసీ ప్రోవేరియంట్ రూ. 1549000/-ఈఎల్ ప్రో వేరియంట్ రూ. 1674000/-ఈ ఎల్ ప్రో లో మరో వేరియంట్ రూ. 1749000/-ఎక్స్-షోరూమ్ ధరలలో లభిస్తుందని చెప్పారు.

# జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా దాసరి అచ్యుతరావు

మాడుగుల:మాడుగుల మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా వీరనారాయణం గ్రామానికి చెందిన దాసరి అచ్యుతరావును నియమితులయ్యారు. మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కోపరేటివ్ మాజీ అధ్యక్షులు దాసరి నానిబాబు కుటుంబం మొదటి నుండి రాజకీయ కుటుంబం కావడంతో దాసరి అచ్యుతరావును మాడుగుల మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబుకి మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణకి, మండల అధ్యక్షుడు గట్రెడ్డి శివాజీకి కృతజ్ఞతలు తెలియజేశారు.



# దుర్గామాత ఆలయానికి 20వేల విరాళం అందించిన రాయపురెడ్డి కృష్ణ



మాడుగుల:మాడుగుల మండల ఎం.కోడూరు గ్రామంలో గల శ్రీ దుర్గాలమ్మ తల్లి ఆలయానికి మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ 20వేల విరాళంగా గ్రామ ఆలయ కమిటీ సభ్యులు రావల శివ, బుచ్చిబాబుకి అందించారు . అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాయపురెడ్డి కృష్ణను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల జనసేన నాయకులు గట్ట రామారావు, మాడుగుల మండల యువజన అధ్యక్షులు పడాల చాణిక్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ స్కిల్స్ లో ప్రావీణ్యం సంపాదిస్తే ఉజ్వల భవిత సొంతం!

**వెర్చ్ కన్సల్టింగ్ సీఇఓ వేణుగోపాల్ రచించిన పుస్తకావిష్కరణలో మాజీ ఉప రాష్ట్రపతి**



పెదవాల్తేరు, మార్చి 22 మేజర్‌న్యూస్:ఆధునికకాలంలో సాఫ్ట్ స్కిల్స్ లో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే ఉజ్వల భవిత సొంతం అవుతుందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. వెర్చ్ కన్సల్టింగ్ సీఇఓ డాక్టర్ చిక్కాల వేణుగోపాల్ రచించిన మూడు సాధికారత పుస్తకాలను ఆయన శు క్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసుకున్న వారే అన్ని రంగాల్లోనూ అందరి కంటే ముందుంటా రన్నారు. రచయిత వెర్చ్ కన్సల్టింగ్ సిఇఒ డాక్టర్ చిక్కాల వేణుగోపాల్ మాట్లాడుతూ సాఫ్ట్ స్కిల్స్ ప్రావీణ్యంలో గణనీయ మార్పులు తీసుకురావడానికి, ప్రభావ వంతమైన నాయకత్వాన్ని ప్రేరేపించడానికి మరియు కలకాలం ప్రభావ వ్యూహాలను బహిర్గతం చేయడానికి ఉద్దేశించి ఈ పుస్తకాలను వ్రాశానన్నారు. తన సుదీర్ఘమైన, పారిశ్రామిక అనుభవంతో, హైదరాబాద్లో ప్రఖ్యాత కంపెనీల సిఇఒలు, మేనేజింగ్ డైరక్టర్లతో కలిసి పని చేయడం ద్వారా తెలుసుకున్న పలు ముఖ్యమైన విషయాలను ఈ పుస్తకాల్లో పొందుపరిచానన్నారు. సమకాలీన వ్యాపార అవసరాలకు సమర్థవంతమైన పరిష్కారాలను పెంపొందించడం, నిపుణులు మరియు పారిశ్రామికవేత్తల మధ్య అంతరాన్ని తగ్గించడం తదితర విషయాలను వీటిలో ప్రస్తావించానన్నారు

## భీమిలి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయమును సందర్శించిన సమగ్ర శిక్ష అధికారులు



భీమునిపట్నం, మార్చి 22, మేజర్ న్యూస్ : భీమిలి కస్తూరీబా గాంధీ బాలిక విద్యాలయం ను సమగ్ర శిక్షా ఏపీసీ శ్రీనివాస్ రావు, సిబిఐ అధికారి నాగవల్లి శివ, సీమేట్ బాబురావు సందర్శించారు. విద్యార్థినులు లక్ష్యాన్ని 6వ తరగతిలోనే పెట్టుకుని దానికనుగుణంగా చదవాలని , మరియు ఇంగ్లీష్ బాగా నేర్చుకోవాలని నాగవల్లి శివ అన్నారు. బాబూరావు విద్యార్థినులను మోటివేట్ చేస్తూ మాట్లాడారు. ఎపీసీ శ్రీనివాస్ రావు విద్యార్థినులను బాగా చదవమని,10వ తరగతి విద్యార్థినులు ఎగ్జామ్స్ బాగా వ్రాస్తున్నందుకు అభినందిస్తూ ఐఐఐటి సీట్స్ సాధించాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో విద్యార్థినులకు పాలిసెట్, ఇంగ్లీష్ గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగా కుమారి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల విందులో ఎమ్మెల్యే వెలగపూడి



ఆరిలోవ, మార్చి 22 (మేజర్ న్యూస్ ) జీవీఎంసీ 11వ వార్డు ఆరిలోవ ముస్తఫా కాలనీ పెద్ద మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం పెద్దలతో విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తో పాటు 11వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రాగతి అచ్చుతారావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజరావు, 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు , వార్డు అధ్యక్షులు గాడిసత్యం, సీనియర్ నాయకులు మోది అప్పారావు, ఖలీషా అహమ్మద్, లింగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నీరు ఉంది కాబట్టే భూమి మీద జీవం ఉంది

**- శనివారం రాత్రి ఒక గంట విద్యుత్తు ఆపి ధరిత్రి గంటను జయప్రదం చేయండి**

**- నీరే కాదా అని వృధా చేస్తే మిగిలేది కన్నీరె**

**- కె శ్రీనివాసరావు, ప్రిన్స్ పాల్, ఎయు సైన్స్ కాలేజీ.**



విశాఖపట్నం, మార్చి 22 మేజర్‌న్యూస్:నీరు ఉంది కాబట్టే భూమి మీద జీవం ఉంది, అందుకే మనం జలవనరులను కాపాడుకోవాలని ఎయు సైన్స్ కాలేజీ. ప్రిన్స్ పాల్ కె శ్రీనివాసరావు అన్నారు . ఈ మేరకు గురువారం ఉదయం ఆంధ్రా యూనివర్సిటీ సైకాలజీ విభాగం లో సిఫా ట్రస్ట్, సైకాలజీ విభాగం సంయుక్తంగా జలవనరుల రోజు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఒక గంట రాత్రి 8.30 నుండి 9.30 వరకూ విద్యుత్తు ఆపి ధరిత్రి గంటను జయప్రదం చేయండని కోరారు. భూగోళం మీద నీటి వనరులలో 99 శాతం ఉప్పు నీరే. ఇందులో 97 శాతం సముద్రాల్లో ఉండగా, మిగితాది నదులు, చెరువుల్లో ఉందన్నారు. తాగడానికి ఉపయోగ పడే జలాలు కేవలం ఒక శాతం మాత్రమే ఉన్నాయి. అందులో 0.86 శాతం చెరువులు,0.02 శాతం నదుల్లో, మిగితా0.12 శాతం భూగర్భ జలాలు. అంటే ప్రపంచ వ్యాప్తంగా కేవలం 0.3శాతం ఉపయోగపడే నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ వనరులే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్ల మంది దాహాన్ని, ఇతర అవసరాలను తీరుస్తున్నాయన్నారు.ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఎ.జె.సాల్మన్ రాజు మాట్లాడుతూ జల వనరులు కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళి మీద ఉందన్నారు. జలమే జీవనాధారం అనె అంశం ప్రతి ఒక్కరూ గుర్తించాలి, పెరుగుతున్న జనాభా కు భవిష్యత్తులో నీటి లభ్యత ఎలా అన్నది అర్థం చేసుకోవాలి అని వివరించారు. జలవనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రకృతి వనరులను కాపాడేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.అకడమిక్ స్టాఫ్ కాలేజ్ గౌరవ ప్రొఫెసర్ ఎన్ ఎ డి పాల్ మాట్లాడుతూ భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటివనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి న్నారు. మానవ చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది అని వివరించారు. జీవం నీటితో మొదలైంది. ప్రకృతి నీటితోనే నడుస్తోంది. అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలన్నారు జీవవైవిధ్య రక్షణ, జీవం నీటితోనే సాధ్యం అవుతుంది కాబట్టి జలవనరులను కాపాడుకోవాలని కోరారు.సైకాలజీ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఎం వి ఆర్ రాజు మాట్లాడుతూ నీటిని వృధా చేస్తూ కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నామని విచారం వ్యక్తం చేశారు. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే, ఉన్న నీటిని వృధా చేయడం బాధాకరమని అన్నారు. నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి తాగడానికి వీల్లేని విధంగా తయారు చేస్తున్నామని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సిఫా ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ శశిప్రభ, సంస్థ ప్రతినిధులు రామలక్ష్మి, ప్రసాద్ లు, వైఆర్ జి కేర్ సంస్థ ప్రతినిధి సుబ్బలక్ష్మి తదితరులు మాట్లాడారు.

## ఎన్నికల ప్రచారంలో భాగంగాఅడుగడుగునా నీరాజనాలు పలికిన ప్రజలు శ్రీ ఆడారి ఆనంద్ కుమార్



విశాఖపట్నం, మార్చి 22 మేజర్‌న్యూస్:ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 63వ వ వార్డు అధ్యక్షులు సోమాధుల సురేష్ గారు గారు, వార్డ్ ఇంచార్జ్ పిలక రామ్మోహన్ రెడ్డి గారు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.చప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు.చచపశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి నియోజకవర్గంలో పరిస్థితిని మీరు గమనించి నాకు ఓటు వెయ్యాలా లేదా అన్నది మీరే నిర్ణయించుకోవాలని ఆయన తెలియజేశారు.చచ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మనం గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు.చచ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను ఆలకించి తక్షణమే వాటి పరిష్కారానికి తన సొంత నిధులతో సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.చచ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## కేకే రాజుని ఎదుర్కొనలేకే మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విష్ణుకుమార్ రాజు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ విశాఖ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు నీ ఎదుర్కొనలేకబిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మహిళల పైన కేకే రాజు పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన వైసీపీ మహిళలు పలువురు విమర్శించారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలు అభివృద్ధితోపాటు మన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో విశాఖను పరిపాలన రాజధాని చేద్దామని నిర్ణయించడం జరిగిందని అన్నారు. అలాంటి ఉత్తరాంధ్ర అభివృద్ధిని చంద్రబాబు నాయుడు అడ్డుకుంటున్నారు కాబట్టే ఆనాడు మా కే కే రాజు ఆధ్వర్యంలో మేమందరం చంద్రబాబు నాయుడుని విశాఖ విమనాశ్రయం లో అడ్డుకోవడం జరిగిందని అన్నారు. శ్రీ కేకే రాజు కి మహిళలంటే అపారమైన గౌరవమని అటువంటి వ్యక్తి పైన నియోజకవర్గం మహిళలపైన విష్ణు కుమార్ రాజు అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరమని అన్నారు. . మీ పార్టీ నాయకుడు సోము వీర్రాజు మోసం చేశాడని మీ పార్టీ వాళ్ళే ఫిర్యాదు చేశారంటే మీకు గానీ, మీ పార్టీ నాయుకులకు గానీ మహిళపై ఎటువంటి గౌరవం ఉందో అర్థం అవుతుందని విమర్శించారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆనంతరం విష్ణు కుమార్ రాజు పై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం జోనల్ ఇన్చార్జి పీల వెంకటలక్ష్మి, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, కార్పొరేటర్లు సాడి పద్మా రెడ్డి, పి.ఉషశ్రీ, చల్లా రజిని కంటిపాము కామేశ్వరి, ఆళ్ల లీలావతి మరియు ఎమ్.లక్ష్మి , బి.రాధ తదితరులు పాల్గొన్నారు

# జనసేనలో పెరుగుతున్న వైసీపీ వలసలు

## ఇది ఆరంభం మాత్రమేనని అంటున్న జనసేన అభ్యర్థిని లోకం మాధవి



**పూసపాటిరేగ, మార్చి 22, మేజర్‌న్యూస్:** వైసిపి నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన జన ప్రవాహాన్ని ఆపలేరని జనసేన, తెదేపా, భాజపా నెల్లిమర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిని లోకం మాధవి అన్నారు. పూసపాటిరేగ మండలంలోని నక్కానపేట, కనిపెట్ట గ్రామాలకు చెందిన నక్కాన రమణ, శ్రీనివాస రావులు వారి అనుచరులతో కలిసి భోగాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో లోకం మాధవి సమక్షంలో వైకాపాకు చెందిన వారంతా జనసేన పార్టీలో శుక్రవారం చేరారు. వారందరికీ లోకం మాధవి పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ ఎక్కడ చూసినా వైసీపీకి చెందినవారు జనసేన పార్టీలో చేరేందుకు ఉత్సాహ పడుతున్నారని ఇది ఆరంభమేనని వైకాపా నుంచి వలసల ప్రభావం కొనసాగుతుందన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం లోని పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ, నెల్లిమర్ల మండలాలలో వైకాపా ఖాళీ కావడం తధ్యమన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఏమి చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడటం వలనే పంచాయతీ లకు చెందిన వైసిపి నాయకులు వారి అనుచరులతో కలిసి జనసేన పార్టీలో కలుస్తున్న విషయాన్ని లోకం మాధవి గుర్తు చేశారు. జనసేన పార్టీకి చెందిన జెండాలు ఇళ్లపై కట్టుకుంటే తొలగిస్తున్నారని వైసీపీ నాయకులు మాత్రం వారికి కార్లకు స్టిక్కర్లను తొలగించ లేదని విమర్శించారు. ఇన్ని అడ్డంకులు సృష్టించిన జన ప్రవాహాన్ని ఆపలేరని రానున్నది జనసేన, తెదేపా, భాజపా ఉమ్మడి ప్రభుత్వమేనని, నెల్లిమర్ల నియోజకవర్గంలో కూడా ఉమ్మడి అభ్యర్థినిగా తన విజయం తధ్యమని ఈ సందర్భంగా లోకం మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, పతివాడ శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు జలపారి శివ, పార్టీ మత్స్యకార రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ కలమట కోటను బద్దలు కొట్టిన ఎం.జీ.ఆర్

## - సీనియర్ టిడిపి కుటుంబాన్ని కాదని మామిడికి టికెట్ ఇచ్చిన అధిష్టానం

## - పాతపట్నంలో మారిన రాజకీయాలు



**మెలియాపుట్టి, మార్చి 22, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటున్న కలమట మోహన్ రావు తనయుడు కలమట వెంకటరమణ ఇటీవల తెలుగుదేశం పార్టీలో వినిపించే పేరు. నిన్న మొన్నటి వరకు కూటమిలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణకు పాతపట్నం టికెట్ ఖరారు అయిందని కలమట తో సహా ఆయన వర్గం కూడా ధీమా వ్యక్తం చేశారు. కలమట వెంకటరమణ వెనుక కింజరాపు కుటుంబం ఉందని సంకేతాలు సైతం వినిపించాయి. ఎంపీ రామ్మోహన్ నాయుడు అయితే ఏకంగా పలు సమావేశాల్లో పాతపట్నం ఎమ్మెల్యేగా కలమట వెంకటరమణ పోటీ చేయనున్నారని బహిరంగంగానే చెప్పారు. అనూహ్య పరిణామాల మధ్య కలమట కుటుంబాన్ని ఢీకొట్టి మామిడి గోవిందరావు (ఎంజీఆర్) టికెట్టు దక్కించుకున్నారు. ప్రస్తుతం పాతపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ఇది హాట్ టాపిక్ గా మారింది. ఇది ఒక ఎత్తు అయితే.. నియోజకవర్గంలో ఇకపై మామిడి గోవిందరావు ఏ విధమైన ఎత్తులు వేసి ప్రజల్లోకి వెళ్తారో చూడాల్సి ఉంది. మామిడి గోవిందరావు కు టికెట్ ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా చాలామంది తెలుగుదేశం శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గెలుపు ఓటములు పక్కన పెడితే కలమట కుటుంబాన్ని కాదని మామిడికి టికెట్టు ఇవ్వడానికి తెలుగుదేశం అధిష్టానం సాహసమే చేసిందని చెప్పాలి. ఇదిలా ఉండగా మరోవైపు ప్రస్తుత వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఉంటున్న రెడ్డి శాంతి పై అసహనంతో ఉన్న నేతలు పలువురు మామిడి గోవిందరావు కి సపోర్టుగా నిలవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల పలు సమావేశాలు వారు నిర్వహించుకున్నారు. నేడో, రేపో ఎంజీఆర్ తో కలిసేందుకు వైసిపి అసమ్మతి నేతలు సిద్ధమవుతున్నారు. మరి వైసిపి అసమ్మతినేతులను మామిడి అక్కున చేర్చుకుంటారా లేదా అన్నది వేచి చూడాలి. ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గ స్థాయిలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నప్పటికీ కూడా మామిడి వైపు వైఎస్ఆర్సిపి నేతలు తిరిగితే మాత్రం వైఎస్సార్ సీపీకి పాతపట్నంలో కష్టాలు ఎదురవుతాయని పలువురు అనుకుంటున్నారు. వైయస్సార్సీపి. అసమ్మతినేతలు ఎమ్మెల్యే చెంతకు చేరుతారా ఎంజీఆర్ తో వెళ్తారా అనేది ప్రశ్నార్థకం. కొత్తూరు మండలంలో లోతుగడ్డ తులసి వరప్రసాదరావు వైఎస్ఆర్సిపి టికెట్ ఆశించి భంగపడిన నేత. ప్రస్తుతం తన దారెటో తెలియాల్సి ఉంది. మరో ప్రక్క మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అనుచరులు నియోజకవర్గంలో కలమటకు టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ పదవులకు రాజీనామాలు చేస్తూ నిరసన తెలుపుతున్నారు. అధిష్టానం పునరాలోచించి ఎంజీఆర్ ను తప్పించి మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ కు పాతపట్నం టిడిపి టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు కు బహుమతి ఇస్తామంటున్నారు..తెలుగుదేశం నేత కలమట వెంకటరమణ వర్గం, తోపాటు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అసమ్మతి నేతల వర్గం కలిసి ఎంజిఆర్ కు సపోర్ట్ చేసినట్లయితే ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికలలో గట్టు ఎక్కడం కష్టమేనని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బెల్లం ఊటలు, నాటు సారాను ధ్వంసం చేసిన పోలీసులు

## ఆంధ్ర, ఒడిశా పోలీసులు జాయింట్ ఆపరేషన్



**పాచిపెంట, మార్చి 22, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఏ ఎస్ పి సునీల్ సోరేన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల పోలీసులు సంయుక్త దాడులు చేపట్టినట్లు సాలూరు రూరల్ సీఐ జి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సాలూరు రూరల్ సీఐ జి బాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర – ఒడిశా రాష్ట్రాల పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భాగంగా 4 వేల రెండు వందలు లీటర్ల బెల్లం ఊటలను, 140 లీటర్ల నాటు సారా ను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి సంబంధించిన లావుడి, కాందిలి, ఒలిసి, పులి గుంట గ్రామాలలో అక్రమంగా నాటు సారాను తయారు చేయడానికి ఉంచిన బెల్లం ఊటలను, నాటు సారాను ధ్వంసం చేసి ఒడిశా రాష్ట్ర పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడులలో సుంకి ఎస్సై మరియు ఒడిశా పోలీస్ సిబ్బంది, పాచిపెంట ఎస్సై పి నారాయణ రావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# పాతపట్నం నియోజకవర్గం వన్ టైమ్ ఎమ్మెల్యేల జాబితాలో కలమట

## రెండోసారీ ఎన్నికైన జాబితాలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేరేనా !

**కొత్తూరు, మార్చి 22, మేజర్‌న్యూస్:** గత అర్ద శతాబ్దం పాతపట్నం రాజకీయాలని విశ్లేసిస్తే వన్ టైమ్ ఎన్నికైన జాబితా లో కలమట వెంకటరమణ చేరారు. ఒకటికి మించి పలుసార్లు ఎన్నికైన ఎమ్మెల్యే లు ఇద్దరే ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే కలమట మోహనరావు ఐదు సార్లు పాతపట్నం నుండి ఎమ్మెల్యే గా ఎన్నిక కాగా స్వర్గీయ లుకలాపు లక్ష్మణదాస్ రెండు సార్లు ఎన్నికయ్యారు. గత యాభై పాతపట్నం రాజకీయ ముఖచిత్రం చూస్తే 1972 లో చుక్క పగడాలమ్మ ,1983 సంవత్సరంలో తోట తులసీ దాసు నాయుడు ,1985లో రాష్ట్ర శాసనసభ జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ధర్మాన నారాయణ రావు,ఒక్కసారి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు.1996 సంవత్సరం పాతపట్నం నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నిక లో నందమూరి లక్ష్మీపార్వతి, 2014 లో కలమట వెంకటరమణ, ఒక్క సారి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు.2019 లో జరిగిన ఎన్నికల్లో పాతపట్నం నుండి రెడ్డి శాంతి ఎమ్మెల్యే గా పోటీచేసి గెలుపొందారు. 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు వైసీపీ నుండి రెండవ సారి టిక్కెట్ దక్కించుకొని పోటీ లో రెడ్డి శాంతి తలపడుతున్నారు.ఈ సారి పాతపట్నం నుంచి విజయం సాధించి ఒకటి కంటే పలుసార్లు ఎన్నికైన ఎమ్మెల్యే ల జాబితా లో చేరుతారా, లేదా ఆమె వన్ టైమ్ ఎమ్మెల్యేల జాబితా లో చేరుతార అన్న విషయం వేచిచూడాల్సిందే. పాతపట్నం నుండి ఒక్కసారి ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎక్కువ మంది ఉన్నారు. ఇది ఒక సెంటిమెంట్ గా పలువురు భావిస్తున్నారు. రెండవ సారి టిక్కెట్ దక్కించుకొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఈ సెంటిమెంట్‌ను అధిక మిస్తారా లేదా అన్న విషయం వేచి చూడాల్సిందే.

# ఎస్.కోట టీడీపీ టికెట్ సస్పెన్స్‌కి తెరతీసిన అధిష్టానం

## లలితకుమారికె మళ్లీ ఛాన్స్ ఈ సారి టీడీపీ గెలిస్తే లలిత కుమారి మంత్రి అయ్యే అవకాశం



**లక్కవరపుకోట, మార్చి 22, మేజర్‌న్యూస్:** ఎప్పటి నుంచొ ఎస్ కోట నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇస్తారో అనే విషయము తెలియక అయోమయము లో టీడీపీ శ్రేణులు వున్నాయి ఈ సస్పెన్స్ కి తెరతీస్తూ శుక్రవారం చంద్రబాబు ప్రక టించిన మూధవ జాబితాలో మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి కోళ్ల లలిత కుమారికే మల్లి అవకాశం ఇచ్చారు దీనితో లలిత కుమారి వర్గీయులు ఎల్ కోటలో ఆమె నివాసం వద్ద సంబరాలు జరుపుకున్నారు అయితే లలితమ్మకు దూరంగా వున్న వారు, ఆమె తో పోటీ పడి చివరి వరకు టికెట్ ఆశించి భంగ పడ్డ గొంప కృష్ణ అతని మద్ధతు దారులు లలితకుమారి ని సపోర్ట్ చేస్తారా లేదా అనేది వెయ్యి డాలర్ల ప్రశ్న అందరు కలిసి పని చేసేలా అధిష్టానం చూస్తుంది అని కొందరు అంటున్నారు ఆలా జరగక ఇంకా అలక పూని కూర్చుంటే ఇక్కడ ఎంపీ గా బొత్స ఝాన్సీ పోటీలో వున్నారు కనుక మంత్రి సత్యన్నారాయణ లలిత కుమారి వ్యతిరేకుల్ని వైసీపీ వైపు ఓటు వేసేలా పావులు కదిపే అవకాశం వుంది లలిత కుమారి టికెట్ తెచ్చుకోవడం ఒక ఎత్తు అయితే గెలుపును అందుకోవడానికి ఈ గ్రూప్ లను ఒక తాటి మీదకు తెచ్చుకుని ముందుకు వెళ్లడం మరొక ఎత్తు పద్మ వ్యూహం లో పడ్డ అభిమన్యునిలా లలితమ్మ పరిస్థితి వుంది ఇన్ని ఎత్తు లు పై ఎత్తులను చిత్తూ చేసి విజయం అందుకుంటే టీడీపీ అధికారం చేజిక్కించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఈమెకు మంత్రి పదవి దక్కే అవకాశాలు చాలా వున్నాయి ఎందుకంటే గత టీడీపీ ప్రభుత్వం లో లలిత కుమారికి మంత్రి పదవి ఇస్తారనే ప్రచారం జోరుగా సాగింది ఈ సారి ఈమె గెలిస్తే టీడీపీ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కవచ్చు సిట్టింగ్ ఎమ్మెల్యే కడుబండి ఇప్పటికే జోరుగా ప్రచారం సాగిస్తున్నారు అయితే ఈయనకు ఎమ్మెల్సీ రఘు రాజు వర్గీయులు వ్యతిరేకంగా ఉన్నారు ఇలాంటి పరిస్థితుల్లో టికెట్ పొందిన లలిత కుమారి ఇకనుంచి టీడీపీ ప్రచారం వైసీపీ కి దీటుగా ఎలా కొనసాగిస్తారో చూడాలి మంత్రి బొత్స వ్యూహాలు ప్రతి వ్యూహాలను లలితమ్మ ఎలా తిప్పికొడుతుందో చూడాలి టికెట్ పొందిన లలిత కుమారికి జనసేన నాయకులూ వబ్బిన సత్యన్నారాయణ సుధా రాజు ఇతర నాయకులూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఐదు ఎకరాల చెరుకు తోట దగ్ధం



బాడంగి, మార్చి 22, మేజర్‌న్యూస్: మండలంలోని పి. వెంకంపేట గ్రామానికి చెందిన పూడి వెంకటరమణ అల్లు సత్యనా రాయణ పూడి గంగ రాజు గంటా సత్యనారాయణ మూడడ్ల అప్పలనా యుడు ఎస్ అప్పల నాయుడు ఎం కృష్ణ తదితర రైతులకు చెందిన సుమారుగా 5 ఎకరాల మొక్క చెరుకు తోట శుక్రవారం అగ్నికి ఆహుతి అయినట్లు బాడంగి మండల అగ్నిమాపక అధికారి రాము నాయుడు విలేకరులకు తెలిపారు ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలను ఆరా తీస్తున్నట్లు ఆయన తెలిపారు.

## లోకం మాధవిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

### మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు



డెంకాడ, మార్చి 22, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ,జనసేన బిజెపి, కూటమి అభ్యర్థి లోకం మాధవి గెలుపుకు అందరూ సమిష్టిగా కష్టపడిపని చేయాలని టిడిపి జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు తీర్మానించారు డెంకాడటిడిపి కార్యాలయం లో శుక్రవారంనాడు మూడు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు డెంకాడ టిడిపి మండల శాఖ అధ్యక్షుడుపల్లి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వా మి నాయుడు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బాయ్ బాయ్ బద్దుకొండ అప్పలనాయుడు అనే నినాదాలు ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కంది చంద్రశేఖర్ రావు టీడీపీ బిజెపి జనసేన నాయకులకు కార్యకర్త లకు సూచించారు అధికార పార్టీ ఎమ్మెల్యే బద్దు కొండ అప్పలనాయుడు అక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన కోరారు అలాగే ఎంపీ సీటు టిడిపికి కేటాయించాలని అలాకాని పక్షంలో బిజెపి ఎంపీ అభ్యర్థిని కూడా గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మూడు పార్టీల నాయకులు సమావేశంలో స్పష్టం చేశారు.. కూటమి అభ్యర్థి లోకం మాధవి టిడిపి నాయకులు బిజెపి నాయకులు ఆశీర్వాదంతో ముందుకు సాగుతానని తెలిపారు .ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయని ఏ కార్యకర్త గానీ నాయకులు కానీ అధర్యపడద్దని రాబోయేది టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వం అని మాధవి తెలియజేశారుఈ సమావేశంలో ఇచ్ఛాపురం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మాజీ జడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ పతివాడ తమ్మి నాయుడు, లోకం ప్రసాదు,పాణి రాజు, గేదెల రాజారావు నల్లం శ్రీనివాసరావు, రాజప్పన్న, చిల్ల పద్మ ఎక్స్ ఎంపీటీసీ ఆది బాబు లంక అప్పలనాయుడు చీకటి సుహాసిని జనసేన నాయకులు తుమ్మ లక్ష్మి,జనసేన నాయకులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ సారి మళ్లీ కోళ్లకే టిక్కెట్టు



శృంగవరపుకోట, మార్చి 22, మేజర్‌న్యూస్: కోళ్ల లలిత కుమారి భర్త.. కోళ్ల అప్పల బాలాజీ రాంప్రసాద్, ఇద్దరు కుమార్తెలు, ప్రస్తుత హోదా నియోజకవర్గ ఇన్చార్జ్, విద్యార్హత.. ఇంటర్మీడియట్ స్వస్థలం.. లక్కవరపు కోట రాజకీయ నేపథ్యం ..2006 నుంచి 2009 వరకు లక్కవరపుకోట మండలంలోని కాసాపేట నుండి గెలుపొంది ఎంపీపీగా పనిచేశారు, నియోజకవర్గం బీసీలకు కేటాయించడంతో 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు.2014లో కూడా ఎమ్మెల్యేగా గెలుపొందారు.2015 నుంచి2017 వరకు రెండు పర్యాయాలు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలుగా పనిచేశారు.

## చిరుధాన్యాలు, పౌష్టి కాహారంతో పోషకాహారంలో పంమాయం




వంగర, మార్చి 22, మేజర్‌న్యూస్: మండలంలో పోషకాహార పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నాడు వంగర సెక్టార్ పరిధిలో గల నీలయ్యవలస అంగన్వాడీ సెంటర్‌లో ఈకార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా గర్భిణీ బాలింతలకు, తల్లులకు పోషకాహారంలో భాగం గా చిరుధాన్యాలు, పౌష్టికాహార లోపప్రాముఖ్యతను అంగన్వాడీ వంగర సెక్టార్ సూపర్ వైజర్ రజనీ దుర్గ వివరించారు.మిల్లెట్లు సూపర్ ఫుడ్స్, వీటిని చిరుధాన్యాలు అంటారనివివరించారు.జొన్న, రాగి, బార్లీ మొదలైనవన్నీ, వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలను గర్భిణీలు, బాలింతలకు వివరిం చారు. చిరుధాన్యాల్లో కాల్షియం, ఐరన్, జింక్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్, విటమిన్-బి-6, 3, కెరోటిన్, లెసిథిన్ మొదలైన మూలకాలు ఉంటాయన్నారు. వీటిని తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుందన్నారు. చిరుధాన్యాలు శరీరంలో ఉండే ఎసిడిటీని అంటే యాసిడ్‌ను తొలగిస్తుందనీ, ఎసిడిటీ వల్ల చాలా నష్టాలు ఉన్నాయనితెలిపారు. చిరుధాన్యాల్లో ఉండే విటమిన్-బి3 శరీరం యొక్క జీవక్రియ ప్రక్రియను సరిగ్గా ఉంచుతుం ని చెప్పారు.చిరుధాన్యాలు టైప్-1, టైప్-2 డయాబెటిస్ ను నివారించగలవని వివరించారు.ఉబ్బసం వ్యాధికి చిరుధాన్యాలు మేలుచేస్తుంది. వీటిని తినడం వల్ల శ్వాస సంబంధిత వ్యాధులన్నీ నయమవు తాయన్నారు. అంతేకాకుండా థైరాయిడ్, యూరిక్ యాసిడ్, మూత్రపిండా లు, కాలేయం వ్యాధులు, ప్యాంక్రియాటిక్ సంబంధిత వ్యాధులను అడ్డుకుం టుందన్నారు. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగు పరచడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. శరీరంలోని ఫ్రీరాడి కల్స్ ప్రభావాలను తగ్గించే యాంటీ ఆక్సిడెంట్ మూలకాలను కలిగి ఉంటుందని వివరించారు. వీటిలోని కెరాటిన్ ప్రోటీన్ కాల్షియం, ఐరన్, జింక్ జుట్టు సంబంధిత సమస్యలను తొలగిస్తుందన్నారు. అదేవిధంగా మూడు నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు వంటి పదార్థాలను తీసుకోవాలని సూచించారు . గర్భవతి నుండి రెండు సంవత్సరాలు పిల్లలకు వారి పోషణ పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కుమారి, మినా, వెంకటలక్ష్మి, వంగర సెక్టార్ అంగన్వాడీ లు, మిగిలిన అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య సామాజిక వేత్త మామిడికి పాతపట్నం దేశం టిక్కెట్



కొత్తూరు, మార్చి 22, మేజర్‌న్యూస్: సామాన్య కుటుంబం నుంచి రాజకీయంగా అంచెలంచెలు ఎదిగి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మామిడి గోవిందరావు ను పాతపట్నం నియోజకవర్గం దేశం అభ్యర్థి గా ఎంపిక చేస్తూ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నియోజకవర్గం లో నలపై ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన కలమట కుటుంబం కాదని అధిష్టానం మామిడి ని ఎంపిక చేయడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. 48 ఏళ్ల వయస్సు గల మామిడి గ్రేడ్యుషన్ పూర్తి చేశారు. తన తండ్రి మామిడి అప్పారావు మరణానంతరం తండ్రి పేరున ట్రస్ట్ స్థాపించి సామాజిక కార్యాక్రమాలు నిర్వహించి పేదబడుగు వర్గాల ప్రజలకు నేనున్నానని నిలుస్తూ సామాజిక కార్యాక్రమాలు చేపట్టారు. ఈ ట్రస్ట్ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గం లో త్రాగునీరు లేని గ్రామాలకు టాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసి మహిళల అభిమానంచూర గొన్నారు.గోవిందరావు ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ స్థాపించి ఆపదలో ఉన్నవారికి సరైన సమయంలో రక్తం సరఫరా చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఆసుపత్రి స్థాపించి ఎటువంటి పీజు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారు.పలు పార్టీ కార్యక్రమా ల్లోపాల్గొన్న మామిడికి కలమట నుండి పలు సమస్యలు ఎదురయ్యాయి.2006 లో వైస్ యంపిపిగా ఆయన తల్లి మహాలక్ష్మి పనిచేస్తూ ఆ పదవిలో 2013 వరకు కొనసాగారు.2014 లో ముందు వైసీపీ చేరిపోయారు.2014 ఎన్నికల్లో పాతపట్నం దేశం టిక్కెట్ వస్తుందన్న సమయం లో శత్రుచర్ల విజయ రామరాజు పాతపట్నం దేశం టిక్కెట్ పై పోటీ చేయగా అప్పుడు మామిడి కి పోటీచేసే అవకాశం కోల్పోయారు. మళ్లీ 2019 ఎన్నికల సమయానికి వైసీపీ నుండి మళ్లీ కలమట దేశం లో చేరడం తో 2019 లో కూడా మామిడి పోటీ చేసే అవకాశం పోయింది. శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం పార్టీ సంస్థాగత ఎన్నికల సమయం లో ప్రధానకార్యదర్శి ఇవ్వాలని ప్రతిపాదన రాగా అసమయంలో కలమట వ్యతిరేకించారని అప్పట్లో పలు విమర్శలు వినిపించాయి. అప్పటినుంచి పాతపట్నం దేశం టిక్కెట్ కోసం ప్రయత్నించడం ప్రారంభించారు. అప్పటి కలమట ప్రయత్నాలకు అడ్డుపడుతూ అధిష్టానం మన్ననలు పొంది చివరకు టిక్కెట్ సాధించడంలో సఫలీకృతుడయ్యారు.

# క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలి

### మలేరియా జోనల్ అధికారి శాంతి ప్రభ




పార్వతీపురం రూరల్, మార్చి 22, మేజర్‌న్యూస్: క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టి జ్వరాలు గుర్తించడం పై సిబ్బంది దృష్టి సారించాలని జోనల్ మలేరియా అధికారిణి డాక్టర్ ఎమ్. శాంతిప్రభ స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు ఆధ్వర్యంలో ఆరోగ్య పర్యవేక్షకులు,ఆరోగ్య సహాయకులకు ఎన్జీఓ హోమ్ లో శుక్రవారం నిర్వహించిన రీ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది నిర్దేశించిన ప్రణాళిక ప్రకా రం ఫీవర్ సర్వలెన్స్ చేపట్టి,త్వరితగతిన జ్వరాలు గుర్తించాలని ఆదేశించారు. తద్వారా చికిత్స సత్వరమే అందించి జ్వర తీవ్రతను నియంత్రించవచ్చు తెలిపారు. రాబోయే సీజన్లో జ్వరాలను అదుపులో ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ సంసిద్ధం కావాలని,శిక్షణలో పొందిన పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవాలన్నారు.దోమలు వృద్ధి చెందే స్థావరాలను గుర్తించడం,నియంత్రణ చర్యలు చేపట్టడం పై ఎక్కువ దృష్టి సారించాలని ఆదేశించారు . అనంతరం డిఎంవో మాట్లాడుతూ రీ ఓరియంటేషన్ ట్రైనింగ్ రెండు రోజులు ఉంటుందని,కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమానికి సంబంధించి ప్రతీ అంశాన్ని పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించడం జరుగుచున్నదని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ,జిల్లా విబిడి కన్సల్టెంట్ రామచంద్ర రావు, మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ అప్పారావు,ఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.